# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

తిరుపతి
ఆదివారం
03-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 240
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, ఆదివారం, తిథి : చవితి సా.06.24 వరకు, నక్షత్రం: రేవతి, ఉ:06.24 వరకు, వర్జ్యం: ఉ.05.38-07.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.46-05.35 వరకు, రాహుకాలం: సా.04.52-06.25 వరకు



# జమిలి జట్టు సిద్ధం

### కోవింద్ కమిటీలో సభ్యుల నియామకం
### వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై కమిటీ ఏర్పాటు
### ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు
### అమిత్ షా, అధీర్ రంజన్, గులాం నబీలకు చోటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్ర ప్రభుత్వం శనివారం కమిటీ ఏర్పాటు చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, సీనియర్ రాజకీయ వేత్త గులాంనబీ ఆజాద్, ఎన్‌కే సింగ్, సుభాష్, హరీశ్ సాల్వే, సంజయ్ కొఠారిలు సభ్యులుగా వ్యవహరి స్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని అనుకుంటోంది. అందులో భాగంగానే ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది. లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది. 'ఒక దేశంఒకేసారి ఎన్నికలు' కోసం చట్టాన్ని తీసుకురావాలంటే శాసన పరిశీలన సంఘం ద్వారా సిఫారసులను పొందవలసి ఉంటుంది. అందుకు భిన్నంగా ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒరిస్సా, సిక్కిం శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరగవలసి ఉంది. ఛత్తీస్‌గఢ్,

..మిగతా 2లో




# ఆదిత్య ఎల్-1 సక్సెస్

### నిప్పులు చిమ్ముతూ నింగిలోకి.. దూసుకెళ్లిన ఆదిత్య ఎల్-1

విజయవంతంగా కక్ష్యలోకి ఆదిత్య

సూర్యుడి రహస్యాల గుట్టు విప్పనున్న ఇస్రో

ప్రపంచం కన్ను భారత్ వైపు

### మిషన్ ఆదిత్య ప్రయోగానికి సుమారు రూ.378 కోట్లు

నిర్ణీత కక్ష్యలోకి చేరిందన్న ఇస్రో

అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు

ఆదిత్యుడి సౌరయానం మొదలైంది

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

పూర్తి వివరాలు.. 2లో

### శాస్త్రీయ కృషి కొనసాగుతుంది..

ఆదిత్య విజయంతో ప్రధాని హర్షం

శాస్త్రవేత్తలకు అభినందనలు వెల్లువ






నింగిలోకి పయనమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం భానుడి భగభగల మాటున దాగున్న అనేక గూఢ అంశాల గుట్టును విప్పుతుంది... సూర్యుడి నుంచి వెలువడే విధ్వంసకర సౌర తుపాన్లు, ప్లాస్మా, జ్వాలల విస్ఫోటాల గురించి ఈ ఉపగ్రహం మరింత అవగాహన కల్పిస్తుంది.. రోదసీలోని ఉపగ్రహాలను, వ్యోమనౌకలను, సమర్థంగా రక్షించుకోడానికి వీలు కలుగుతుంది..

– శాస్త్రవేత్తలు





# సెంచరీ కొట్టిన రోవర్

### స్లీపింగ్ మోడ్‌లోకి.. ల్యాండర్, రోవర్

చివరి దశకు చేరిన చంద్రయాన్-3..

100 మీటర్లు తిరిగిన ప్రజ్ఞాన్

చంద్రునిపై ప్రజ్ఞాన్ రోవర్ అసైన్‌మెంట్ పూర్తి

చంద్రయాన్ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం : ఇస్రో

ఇక విక్రమ్ విశ్రమం, ప్రజ్ఞాన్ నిద్ర

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

- చంద్రునిపై సూర్యకాంతి క్షీణిస్తుండటం వల్ల విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ రెండింటినీ స్లీప్ మోడ్‌లో ఉంచడానికి ఇస్రో సిద్ధమవుతోంది.
- అంతరిక్షం ఇప్పుడు గ్లోబల్ బిజినెస్‌గా మారిన దశలో చంద్రయాన్-3 దశలో పరీక్షల ఫలితాలు భారతదేశానికి ఎంతగానో దోహదపడుతాయి.



### గిరిజనుల భూములపై కాంగ్రెస్ కన్ను

రాష్ట్రాన్ని అవినీతికి కోటగా మార్చారు

కేంద్రమంత్రి అమిత్ షా

2



### బీజేపీ ఆదివాసీలను అటవీవాసులుగా పిలుస్తోంది

బీజేపీ పని ప్రజలను విభజించడం, హింసను వ్యాప్తి చేయడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం : రాహుల్

2



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేం సిద్ధం

జమిలి ఎన్నికలయినా రెడీగానే ఉన్నాం

ఐటిశాఖ మంత్రి అమర్‌నాథ్ స్పష్టీకరణ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, దేశ వ్యాప్తంగా జమిలి ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి వైసిపి సిద్ధంగా ఉందని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. దేశవ్యాప్తంగాపై చర్చ జరుగుతోంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే ఎవరికి లాభం, ఎవరికి నష్టం అని రాజకీయ పార్టీలు ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలో ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలతో ఏపీకి పెద్దగా నష్టమేం లేదన్నారు. ఎన్నికలకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామన్నారు. పార్టీ తుది నిర్ణయం సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు ఎండాడలో వైఎస్సార్సీపీ నూతన కార్యాలయం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కోలా గురువులు, అవంతి శ్రీనివాస్,

..మిగతా 2లో

## సొంత గడ్డపై డా.వైఎస్సార్ వర్ధంతి

ఇడుపులపాయలో వైఎస్సార్‌కు సీఎం జగన్ నివాళి

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సీఎం జగన్

వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు



**కడప, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమంలో కుటుంబం యావత్తూ నివాళి అర్పించింది. వైఎస్సార్ ఘాట్ వద్ద సీఎం వైఎస్ జగన్ ఘన నివాళి అర్పించారు. వైఎస్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఆయన తనయుడు, సీఎం వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పించారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద

..మిగతా 2లో



## కమనీయం శ్రీ రాఘవేంద్రుని మహా రథోత్సవం

శ్రీ మఠంలో ఉత్తరారాధన వేడుకలు

హెలికాప్టర్‌తో పూల వర్షం

భక్త జన సంద్రంగా మంత్రాలయం

వివరాలు.. 6లో

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు 2



# వచ్చేది టీడీపీ ప్రభుత్వమే






### జగన్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

టిడిపి నేత అచ్చన్నాయుడు

జగన్ పాలనకు చరమగీతం తప్పదు

వైసిపి పాలనతో ప్రజల్లో తీవ్ర ఆందోళన

బాదుడే బాదుడు కార్యక్రమంతోనే వైసీపీ పతనం

కాకినాడలో టీడీపీ జోన్-2 విస్తృతస్థాయి భేటీ

అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచం

కాకినాడ టీడీపీ సమావేశంలో చంద్రబాబు

ఈ నెల 5 నుంచి 9 వరకు ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పర్యటించనున్న చంద్రబాబు

**కాకినాడ, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్‌ను సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఇన్ఛార్జిలు, క్లస్టర్లతో కాకినాడ జోన్ 2 సమావేశం నిర్వహించారు. టీడీపీ చేపట్టిన 'బాదుడే బాదుడు' కార్యక్రమంతోనే వైసీపీ పతనం ఆరంభమైందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంతో టీడీపీ బలంగా పుంజుకొందని చెప్పారు. భవిష్యత్తుకు భరోసా అనే కార్యక్రమంతో జనానికి మంచి భరోసా ఇస్తున్నామని తెలిపారు. దీంతో జనంలో టీడీపీకి మంచి క్రేజ్ వచ్చిందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలతో ప్రజలు అల్లాడి పోతుంటే సైకో ముఖ్యమంత్రి అసలు పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో 45 సంవత్సరాలు నుంచి ఉంటున్నానని, ఇంత అరాచకమైన పాలన ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు మండిపడ్డారు. రహదారులు లేక రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోతుంటుంటే సైకో ముఖ్యమంత్రి వాటిని చూసి పైశాసిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ చూడలేమని ఎద్దేవా చేశారు. గత శాసన మండలి ఎన్నికల నాటి నుంచి నేటి సర్పంచి

..మిగతా 2లో

### మంచిమాట

ఆనందంలో, ఉన్నప్పుడు మీతో ఎవరున్నారని కాదు, మీరు బాధలో ఉన్నప్పుడు మీకు అండగా, ఎవరున్నారు అనేదే నిజమైన బంధం.

శుభోదయం

# ఆదిత్య ఎల్-1 సక్సెస్



శ్రీహరికోట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): చంద్రయాన్3 విజయవంతం అయిన తరువాత సూర్యుడి దిశగా ఇస్రో ప్రయోగాలకు సిద్ధమైంది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) తాజాగా ప్రయోగానికి వేదికైంది. ఇందులో భాగంగా ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని తీసుకొని పీఎస్ఎల్వీ సీ-57 వాహకనౌక శనివారం నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది. ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్యుడి సౌరయానం మొదలైనట్లు వెల్లడించింది.. ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1(స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు శనివారం ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే.

ఇస్రో అంచనాల ప్రకారమే ప్రయోగం సాగుతోంది. ఆదిత్య ఎల్-1 గమనాన్ని షార్ నుంచి శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఆదిత్య ఎల్-1 లాంచింగ్ విజయవంతమైనట్టు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు.

రాకెట్ నుంచి ఆదిత్య ఎల్1 విజయవంతంగా విడిపోయిందని, దానిని కక్షలోకి ప్రవేశ పెట్టినట్టు పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతమవడానికి సహకరించిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం చాలా ప్రత్యేకమైందని, 125 రోజుల పాటు ఈ ఉపగ్రహం ప్రయాణం చేస్తుందని, భూమి నుంచి సూర్యుడి దిశగా ఉన్న 'ఎల్-1'(లగ్రాంజ్) పాయింట్ను చేరుకోనుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. అంతరిక్షంలో లగ్రాంజ్ పాయింట్ అనేది పార్కింగ్ ఏరియాలాంటిది. ఆదిత్య ఎల్-1 ఇక్కడకు చేరుకున్న తరువాత సూర్యుడి దగ్గర జరిగే పరిణామాలను మనకు అందిస్తుంది. ఇలా సూర్యుడి చుట్టూ ఐదు లగ్రాంజ్ పాయింట్లు ఉన్నాయి.

అందులో ఎల్-1 వద్దకు ఆదిత్య ఉపగ్రహం చేరుకుని అక్కడ నుంచి సూర్యుడిని నిరంతరం పరిశీలిస్తుంది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రదేశంలోకి భారత్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం ఇదే మొదటిసారి. ఈ ప్రదేశం నుంచి ఎలాంటి అవరోధాల్లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసే వీలుంది. ఇందులో 7 పరిశోధన పరికరాలు ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫోటో స్పియర్, క్రోమో స్పియర్ సహా వెలుపల ఉండే కరోనానూ అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి ఎన్నో అంశాలను శోధిస్తాయి.

వీటివల్ల సౌర తుపానుల నుంచి అంతరిక్షం లోని ఆస్తులను కాపాడుకోవడానికి వీలవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన మొత్తం 22 సూర్య ప్రయోగాల్లో నాసా 2018లో చేసిన పార్కర్ ప్రోబ్ ప్రయోగం అత్యంత వ్యయంతో కూడుకున్నది. దానికి ఏకంగా 12 వేల కోట్లు ఖర్చు కాగా, మన ఆదిత్య ఎల్-1 ప్రయోగానికి కేవలం రూ. 400 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. దీంతో సూర్యుడిపై అత్యంత చౌక ప్రయోగంగా ఆదిత్య ఎల్-1 నిలవనున్నది.

### ప్రయాణం ఇలా

పీఎస్ఎల్వీ రాకెట్ మొదట ఆదిత్య ఎల్-1ను భూదిగువ కక్షలో ప్రవేశ పెడుతుంది. ఆ తర్వాత దీన్ని మరింత దీర్ఘవృత్తాకార కక్ష లోకి పంపుతారు. ఆదిత్య ఎల్-1 లోని రాకెట్లను ఇందుకు ఉపయోగిస్తారు. ఆ తర్వాత ఎల్-1 బిందువు వైపు ఆదిత్యను నడిపిస్తారు. ఈ క్రమంలో అది భూ గురుత్వాకర్షణ ప్రభావ ప్రాంతం (ఎస్వోఐ)ను దాటి వెళుతుంది. అనంతరం క్రూజ్ దశ ప్రారంభమౌతుంది. ఇలా నాలుగు నెలల ప్రయాణం తర్వాత ఉపగ్రహంఎల్1 బిందువును చేరుకుంటుంది. ఆదిత్య ఎల్1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. అందులోని ప్రధాన సాధనమైన విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనా గ్రాఫ్ (వీఈఎల్సీ) రోజుకు 1,440 చిత్రాలను పంపుతుంది. అంటే నిమిషానికి ఒక ఫోటో అన్నమాట. ఇది ఆదిత్య ఎల్1 లో సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైన సాధనం.. వీఈఎల్సీ బరువు 190 కిలోలు, అది ఐదేళ్ల పాటు సేవలు అందిస్తుంది. ఇంధన వినియోగ తీరును బట్టి అది మరింత ఎక్కువ కాలం పనిచేసే అవకాశం కూడా ఉంది.

### మరో ఆరు పరికరాలు

సోలార్ అల్ట్రావయలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ ఇది సూర్యుడి లోని ఫొటోస్పియర్, క్రోమోస్పియర్ ప్రాంతాలను అతినీల లోహిత తరంగ దైర్ఘంలో చిత్రీకరిస్తుంది. తద్వారా సౌర రేడియో ధార్మికతను కొలుస్తుంది. సోలార్లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (సొలెక్సెస్), హై ఎనర్జీ ఎల్1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (హెచ్ఈ ఎల్1 ఓఎస్) ఈ రెండు సాధనాలూ సూర్యుడి నుంచి వచ్చే ఎక్స్‌రే జ్వాలలను అధ్యయనం చేస్తాయి. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్పెరిమెంట్ (ఆస్పెక్స్), ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య (పాపా). ఈ రెండు పరికరాలు సౌర గాలులు, ఆవేశిత అయాన్లు, వాటిలో శక్తి విస్తరణ తీరును శోధిస్తాయి.

మ్యాగ్నెటో మీటర్.. ఎల్1 బిందువు వద్ద గ్రహాంతర అయస్కాంత క్షేత్రాలను పరిశీలిస్తుంది. చంద్రుడిపై చంద్రయాన్ 3 ని ల్యాండింగ్ చేసినట్టుగా ఆదిత్య ఎల్1ను కూడా సూర్యుడిపై ల్యాండ్ చేస్తారా అన్న సందేహాలు అందరి లోనూ నెలకొన్నాయి. అయితే గ్రహాల మాదిరిగా సూర్యుడి ఉపరితలం ఘన స్థితిలో ఉండదు. సూర్యుడు వాయుగోళం మాదిరిగా ఉంటాడు. దీంతో సూర్యుడి బయటి పొర కరోనాలోకి రాకెట్ ప్రవేశిస్తే సూర్యుడిపై దిగినట్టుగానే పరిగణిస్తారు.

### శాస్త్రవేత్తల సంబురాలు

ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం కావడంతో షార్లో ఇస్రో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య ఎల్1 లాంచింగ్ విజయవంతమైందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆదిత్య ఎల్1 కోసం పనిచేసిన శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు చెప్పారు. ఆదిత్య ఎల్ 1 దాదాపు 125 రోజులు ప్రయాణించి.. ఎల్ 1 పాయింట్ను చేరుకుంటుందని.. ఆదిత్య ఎల్1కు ఆల్ ది బెస్ట్ చెప్పాలని అన్నారు. అటు ఆదిత్య ఎల్ 1 ప్రయోగం సక్సెస్ కావడంపై కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## సెంచరీ కొట్టిన రోవర్

బెంగళూరు, సెప్టెంబర్ 2 : చంద్రుడిపై ఇప్పుడు ప్రజ్ఞాన్ రోవర్ 100 నాటౌట్‌గా నిలిచింది. ఓ వైపు శనివారం ప్రతి ష్టాత్మక ఆదిత్యా ఎల్ 1 ప్రయోగం విజయవంతం అయిన దశలో ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడారు. ఈ దశలోనే చంద్రయాన్ 3 ప్రయోగం సజావుగా ఉందని, ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై విజయవంతంగా 100 మీటర్ల దూరం తిరుగాడిందని తెలిపారు. చంద్రుడిపై కీలకమైన ప్రయోగాల దిశలో ఇది అత్యంత విశిష్టమైన ప్రక్రియ అయింది. రోవర్ ఇప్పుడు వంద మీటర్ల ప్రయాణం సాగించింది. ఇప్పటికీ అలుపు సొలుపు లేకుండా పనిచేస్తోందని ఇస్రో తరపున ట్వీటు వెలువరించారు. ప్రజ్ఞాన్ 100 అని సంబోధించారు. చంద్రుడి ఉపరితల ఫోటోలను ఎప్పటికప్పుడు రోవర్ పంపిస్తోంది. ఇక్కడ పలు రకాల ఖనిజాలు, మూలకాలు, ఆక్సిజన్ ఆనవాళ్లు ఉన్నాయని కూడా ఇప్పటివరకూ సాగించిన చంద్రయాన్ 3 అధ్యయనంలో వెల్లడైంది. ఇక హైడ్రోజన్ ఆనవాళ్లు కూడా కనుగొంటే చంద్రుడిపై మనిషి ఉండేందుకు వీలుంటుందని విశ్లేషిస్తున్నారు. పైగా అత్యంత విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అయితే ఇది భూగోళంలోని మానవాళి చరిత్రను మలుపు తిప్పుతుంది.

### ఇక విక్రమ్ విశ్రామం, ప్రజ్ఞాన్ నిద్ర : సోమనాథ్

చంద్రుడిపై ఇప్పుడున్న పగటిపూట దశ ముగుస్తు ఉండటంతో ఇక రోవర్, ల్యాండర్లు నిద్రావస్థలోకి వెళ్లుతాయని ఈ ప్రక్రియ వచ్చే ఒక్కటి రెండు రోజులలో ఆరంభం అవుతుందని ఇస్రో ఛైర్మన్ శనివారం తెలిపారు. ఈ నెల 7వ తేదీ దరిదాపుల్లో చంద్రమండలం చీకటి దశకు చేరుకుంటుంది. ఇది 14 రోజుల పాటు ఉంటుంది. పగటిపూట కాంతితోనే ల్యాండర్ రోవర్లు పనిచేస్తూ ఉంటాయి. తరువాత ఇవి పనిచేయడం ఆగిపోతుంది. తరువాతి పగటి దశ వచ్చే వరకూ ఇవి పూర్తిగా అంతరించి పోకుండా ఉంటే తిరిగి వీటిని పగటిపూట కాంతితో పునరుజ్జీవం చేయించవచ్చు. దీనితో తిరిగి చంద్రుడిపై వీటి అన్వేషణలకు వీలేర్పడుతుందని ఇస్రో వర్గాలు ఆశిస్తున్నాయి. అంతరిక్షం ఇప్పుడు గ్లోబల్ బిజినెస్‌గా మారిన దశలో చంద్రయాన్ 3 దశలో పరీక్షల ఫలితాలు భారతదేశానికి ఎంతగానో దోహదపడుతాయి. ఈ దిశలో ఇప్పటివరకూ ల్యాండర్, రోవర్ పంపించిన సంకేతాలు, సమాచారం అత్యంత కీలకమైనదిగా భావించాల్సి ఉంటుందని ఇస్రో తెలిపింది.

## శాస్త్రీయ కృషి కొనసాగుతుంది..

న్యూఢిల్లీ : శనివారం ఉదయం 11.50 గంటలకు ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో శావేత్తలకు అభినందనలు తెలిపారు. 'చంద్ర యాన్-3 విజయం తర్వాత భారత్ తన రోదసి యాత్రను కొన సాగిస్తోంది. భారతదేశపు మొట్టమొదటి సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 విజయవంతంగా ప్రారంభించినందుకు శావేత్తలు, ఇంజనీర్లకు అభినందనలు. ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం విశ్వంపై మంచి అవగాహన పెంపొందిం చడానికి అవిశ్రాంతంగా శాస్త్రీయ ప్రయత్నాలు కొనసాగుతాయని మోడీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

కాగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఇస్రో శావేత్తలని అభినందించారు. ఈ సందర్భంగా 'భారతదేశపు మొట్టమొదటి సౌర మిషన్ అయిన ఆదిత్యఎల్1 ప్రయోగం భారతదేశ స్వదేశీ అంతరిక్ష కార్యక్రమాన్ని కొత్త పథంలోకి తీసుకెళ్లే ఒక మైలురాయి సాధన. ఇది అంతరిక్షం, ఖగోళ దగ్విషయాలను బాగా అర్థం చేసుకోవడానికి మనకు ఎంతగానో సాయపడుతుంది. శావేత్తలు, ఇంజినీర్లను నేను అభినంది స్తున్నాను. మిషన్ విజయవంతం అయినందుకు నా శుభాకాంక్షలు' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

ఆదిత్య ఎల్ 1 విజయవంతమైనందుకు తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. పరిశోధనా రంగంలో ఇస్రో మరో కీలక మైలురాయిని దాటింది అని కెసిఆర్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శావేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శావేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్రో శావేత్తలకు అభినందనలు తెలియజేశారు. భారతీయ అంతరిక్ష సాంకేతికతను మరింత ఎత్తుకు తీసుకెళ్లారంటూ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

## గిరిజనుల భూములపై కాంగ్రెస్ కన్ను

రాయ్‌పూర్, సెప్టెంబర్ 2 : ఛత్తీసగఢ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రచారంలో పాలొ న్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతిని లక్ష్యం చేసుకుని 'ఆరోప్ పత్ర' పేరుతో బ్రహ్మాస్త్రాన్ని ఎక్కుపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ను ఉద్దేశించి రాహుల్ బాబాయ్ గిరిజనులకు ఏం చేశారో చెప్పాలని అమిత్ షా ప్రశ్నించారు. అంతే కాకుండా.. భూపేష్ బఘే ల్ ప్రభుత్వం అవినీతిమయమైందని మండిపడ్డారు. ఛత్తీసగఢ్‌ను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దామని గిరిజన సోదరులకు చెప్పాల నుకుంటున్నానని అమిత్ షా అన్నారు. ఛత్తీసగఢ్‌ను సుందరంగా తీర్చిదిద్దే పని రమణ్‌సింగ్ చేశారని.. 32 శాతం రిజర్వేషన్లు కల్పిం చారని రమణ్‌సింగ్ అన్నారు. ఆశలు, నమ్మకాలను వమ్ము చేసి.. రాష్ట్రంలోని కోట్లాది మంది కష్టాన్ని తమ ఢిల్లీ కోర్టులో నింపుకోవడా నికి రాష్ట్రాన్ని అవినీతికి కోటగా మార్చారని దుయ్యబట్టారు. ఛత్తీసగ ఢ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడు తోందని గిరిజన ప్రాంతాల్లో మతమార్పిడులను నిరోధించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, గిరిజన సోద రులు, సోదరీమణులు ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని అమిత్ షా తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోసం సిద్ధంగా ఉన్నారని హోంమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి అవినీతి ని, నల్ల కుబేరులను ప్రజల ముందుకు తీసుకువస్తామని పేర్కొన్నా రు. మరోవైపు రాష్ట్రంలో రైతులకు 2 శాతం వడ్డీకి రుణాలు ఇచ్చే పనిని బీజేపీ చేసిందని.. మాజీ సీఎం రమణ్‌సింగ్ ఇంటింటికీ బియ్యం పంపిణీ చేశారని తెలిపారు.

## బీజేపీ ఆదివాసీలను అటవీవాసులుగా పిలుస్తోంది

రాయ్‌పూర్, సెప్టెంబర్ 2 : ఛత్తీసగఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అనం తరం అక్కడ ఏర్పాటు చేసిన 'రాజీవ్ యువ మితాన్ క్లబ్ కార్యక్ర మంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా.. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బీజేపీ భారతదేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచిందని అన్నారు. బీజేపీ, నరేంద్ర మోడీ భారతదేశంలోని ఇద్దరు, ముగ్గురు బిలియనీర్ల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. భారత ప్రధాని అదానీపై విచారణ జరపలేరని, ఎందుకంటే విచారణ తర్వాత నష్టం అదానీకి కాదని విమర్శించారు. మరోవైపు జీఎస్టీ, పెద్దనోట్ల రద్దుతో చిన్న వ్యాపారా లు ధ్వంసమయ్యాయని, ఇవి ఉద్దేశపూర్వకంగా చేసినవేనని తప్పుప ట్టారు. బీజేపీ పని ప్రజలను విభజించడం, హింసను వ్యాప్తి చేయ డం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడమని రాహుల్ గాంధీ దుయ్యబ ట్టారు. అయితే కాంగ్రెస్ చేసే పని ప్రజలను ఏకం చేయడమని అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ చెప్పుకున్న గొప్పలను రాహుల్ ప్రస్తావిస్తూ, ప్రతి ఎన్నికలకు ముందు బీజేపీ ఒక సంఖ్య చెబుతుందని, కర్ణాటకలో కూడా 230 నుంచి 250 సీట్లు గెలుచుకుంటామని చెప్పుకుందని, కానీ కర్ణాటకలోని ప్రతి పేద వ్యక్తి కాంగ్రెస్‌కు ఓటు వేశాడని అన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామన్న హామీని బీజేపీ నెరవేర్చలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల దాకా టీడీపీ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేస్తున్నారం టే భవిష్యత్తులో టీడీపీ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చని చంద్రబాబు తెలిపారు. తనకు ఐటీ నోటీసులు ఇచ్చారంటూ వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై చంద్రబాబు పరోక్షంగా స్పందించారు. మ్దుప ఏళ్లుగా తనపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు కూడా తనపై అదే చేస్తున్నారని అన్నారు. ఏపీలో ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో టీడీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఆ పార్టీ అధినాయకత్వం దృష్టి పెట్టింది. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలను తొలగించడానికి పార్టీ అధినేత అత్యంత ప్రాధాన్య త ఇస్తున్నారు. నేతలు కలసికట్టుగా ఉంటేనే వైసీపీని ఎదుర్కోగలమని ఆయన భావిస్తున్నారు. కరెంట్ కోతలతో జగన్ ప్రభుత్వం ప్రజలను అనేక కష్టాలు పెడుతోందని చంద్రబాబు మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. కరెంట్ లేక ప్రజలు ఈ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నా రు. డబ్బు సంపాదన తప్ప వైసీపీ నేతలకు మరో పని లేదు. నాలు గేళ్లలో రూ.40వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. ఇసుక దొర క్క పేదలు ఇళ్లు కట్టుకోలేక పోతున్నారని అన్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఉచితంగా ఇసుక ఇచ్చేవాళ్లమని గుర్తు చేశారు. 2014లో ఇ చ్చిన హామీలను అమలు చేసినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. ఉద్యో గులకు 42శాతం ఫిట్మెంట్ ఇచ్చినట్లు చెప్పారు. టీడీపీ పథకాలన్నీ రద్దు చేశారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చేందుకు కార్యక్రమం రూపొం దించాం. మనం అమలు చేయబోతున్న అంశాలను ప్రజలకు చెప్పా ల్సిన అవసరం ఉంది. రాజమహేంద్రవరం మహానాడులో సూపర్ శక్తి తీసుకొచ్చాం. నా సంతకంతో ప్రజలకు అగ్రిమెంట్ ఇస్తున్నాం. మద్య పాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి ధరలు పెంచారు. నాసి రకం మద్యం సరఫరా చేస్తున్నారు. సంపద సృష్టించి పేదలకు పంచు తాం. పీ4 పథకం అమలు చేస్తాం. ప్రజలు, ప్రభుత్వం, పీపీపీ మోడ ల్ అమలు చేసి పేదరికం నుంచి బయట పడేలా చేస్తాం. తల్లుల కష్టా లు చూసి దీపం పథకం అమలు చేశాం. ఇంటికి ప్రతియేటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం. అవసరమైతే పేదలకు మరో సిలిండర్ ఇస్తాం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పి స్తామని చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో, కాకినాడలో టిడిపి జోన్ 2 కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. బాబు ష్యూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ 45 రోజుల కార్యక్రమంపై చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎంత బలంగా తీసుకెళితే అంతగా ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. నేతల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్ర మంలో పార్టీ నేతలు యనమల రామకృష్ణుడు, అచ్చన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బండారు సత్యారాయణ,నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. శనివారం నాడు టీడీపీ జోన్ 2 సమావేశం కాకినాడలో నిర్వహించారు. ఈ సమావేశానికి అచ్చెన్న హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో విధి విధానాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్న మీడియాతో మాట్లాడుతూ.. ఐదుకోట్ల మంది ఆంధ్రులు జగన్ ప్రభుత్వాన్ని ఛీ కొడుతున్నారు. వ్యవస్థలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భ్రష్టు పట్టించారు.60 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపారు. వారానికొకసారి కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బిఐ నుంచి అప్పులు తెస్తున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 13 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారు. తెచ్చిన డబ్బును తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారు. ఒక్క ఇసుక మీద 40 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఇసుక మీద దోచుకున్న ప్రతి రూపాయిని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకా మళ్లీ వసూలు చేసి పేదవారికి పంచుతాం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ వంశీ, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేశ్ కుమార్, ప సుపులేటి బాలరాజు, కేకే రాజు, ఎంపీ ఎంవీవీ, మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు. 26జిల్లాల్లో 26పార్టీ కార్యాలయాలు నిర్మించాల ని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. విశాఖ జిల్లాలో మొ దట కార్యాలయాన్ని ప్రారంభించాం అన్నారు. త్వరలో మిగతా పను లు పూర్తి చేస్తామన్నారు. ఇకనుంచి జిల్లాకు సంబంధించి కార్యక్రమాల ను ఇక్కడి నుంచే నిర్వహిస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి ఈ వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని సెంట్రల్ పార్టీ కార్యాలయంగా ఉపయో గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఆరు, ఏడు నెలల్లో ఎన్నికలు రానున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లుగా జమిలి ఎన్నికలు వచ్చినా వైసీపీకి ఏ అభ్యంతరం లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగడంతో తమకు ఏ నష్టం లేదన్నారు. అయితే జమిలి ఎన్నికలపై పార్టీలో చర్చించి సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటా రని చెప్పారు. జమిలితో రాష్ట్రంలో కేవలం మూడు నెలలు ముందుకు ఎన్నికలు వస్తాయని, అయితే ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం సాధించేది వైసీపీయేనని దీమా వ్యక్తం చేశారు. ప్రజలు మరోసారి సీఎం జగన్ కు అధికారం ఇస్తారని ఆకాంక్షించారు. 2019లో వచ్చిన ఫలితాలు 2024 ఎన్నికల్లోనూ రిపీట్ చేస్తామన్నారు. గడప గడపకు ప్రభుత్వంతో ప్రజల్లోకి వెళ్తున్నామని, ప్రజలకు తాము చేసిన మేలు గురించి, ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తున్నాం. వారి అభిప్రా యాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి వైసీపీ కార్యకర్త తమ పార్టీ విజయానికి కృషి చేయాలని, సీఎం జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని పిలుపునిచ్చారు. జమిలీ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలీపై ఓ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 1822 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో జమిలి ఎన్నికలపై చర్చిం చేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతోంది. కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో రిటైర్డ్ జడ్జిలు, మాజీ కేబినెట్ సెక్రటరీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో పాటు రిటైర్డ్ ఎలక్షన్ కమిషనర్, నిపుణులు ఉంటారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లుని ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

## సొంత గడ్డపై డా.వైఎస్సార్ వర్ధంతి

(మొదటిపేజీ తరువాయి)

పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి శ్రీమతి వైఎస్ భారతి, తల్లి శ్రీమతి వైఎస్ విజ యమ్మతో పాటు ఇతర కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతిని ధులు.. వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి అంజలి ఘటిం చారు. నివాళి కార్యక్రమంలో వైఎస్ షర్మిల కూడా పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమె తండ్రి నివా సం వద్ద నివాళి అర్పించారు. అలాగే పలువురు వైఎస్ బంధువులు, అభిమానులు కూడా నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జమిలి జట్టు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

మధ్య ప్రదేశ్, మిజోరాం, తెలంగాణ, రాజస్థాన్ శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలు డిసెంబర్‌లో జరగాల్సి ఉంది. మరో వైపు హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల అనంతరం 5 నుంచి 7 నెలల్లోగా జరగవలసి ఉంది. ఈ రాష్ట్రాలన్నిటి తోనూ సంప్రదించి, లోక్‌సభ ఎన్నికలతో పాటు శాసన సభల ఎన్నికల నిర్వహణకు ఒప్పించాలని కేంద్రం భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ మిగిలిన 15 రాష్ట్రాల పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. వీటిలో కొన్ని రాష్ట్రాల శాసన సభల పదవీ కాలం ఒక ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఉంది. ఉదాహ రణకు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు ఈ ఏడాది లోనే ఎన్నికలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రాల్లో 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ 15 రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు లేవు. కొన్నిటిలో బిజెపి, మరికొన్నిటిలో కాంగ్రెస్, ఇతర పార్టీలు, కూటములు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నాయి కాబట్టి అధికారాన్ని ముందు గానే వదులుకోవడానికి ఇష్టపడే అవకాశం లేదు. అందుకే పాక్షిక జమిలీకి ప్రతిపాదిస్తారని అంటున్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మంత్రాలయం, సెప్టెంబర్ 2, (మనం న్యూస్) : శ్రీ రాఘవేం ద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా, శనివారం సాయంత్రం యోగీంద్ర కళామంటపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన రాకేష్ కార్తీక్ నటనం నాట్యం ఇన్స్టిట్యూట్ డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యం, హైదరాబాద్‌కు చెందిన డా. నీలిమ ఎసుదర్శన్ వారిచే కర్నాటక సంగీతం, బెంగళూరుకు చెందిన ప్రభాత ఆరట్స్ ఇంటర్నేషనల్ వారిచే నృత్యరూపకం ఎంత గానో అలరించాయి. కళాకారులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థు లు శేష వస్త్రము, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## కుప్పంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కుప్ప మునిసిపాలిటీ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు వక్తలు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి గారి చివరి కోరిక రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయడమే ఆయనకు ఘనమైన నివాళి అని తెలిపారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వి. కేశవరాజు, కుప్పం నియోజకవర్గ ఓ బిసిఅధ్యక్షుడు మురుగేష్, గోవిందు, మునుస్వామి, సుందరమూర్తి, ఇర్ఫాన్, ఇజాం, తిమ్మప్ప,మునిరామయ్య, వేలు, నాగరాజు, వేణు, మునికుట్టి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం అందించిన వైస్ చైర్మన్ హాఫీజ్



కుప్పం, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి9వ వార్డు మోడల్ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలకు జగనన్న పౌష్టిక ఆహారం అందజేసిన వైస్ చైర్మన్ ఎస్.డి హాఫీజ్ మరియు వార్డు సభ్యులు మరియు వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదకు కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి వార్డు వాలంటీర్ మనోరంజని గారి అమ్మ శాంతి ఆరోగ్యం బాగాలేక మరణించడం జరిగింది సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ వైఎస్ఆర్సిపి పార్టీ తరపున అంత్యక్రియలు గాను 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించమని తెలపడంతో కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ మరియు సీనియర్ నాయకులు 17వ వార్డు కౌన్సిలర్ రంగన్న అతని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది, మరియు వైఎస్ఆర్సిపి పార్టీ తరపున వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్ప్లాంట్ అడ్వైజరీ

- కమిటి సభ్యులుగా డాక్టర్ ఆర్.వి. కుమార్



తిరుపతి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ కేరళ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ కేరళ రాష్ట్రం కోజికోడ్లోఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్ ప్లాంట్ ఇన్నిట్యూట్ అడ్వయిజరీ కమిటి సభ్యులుగానియమితులయ్యారని స్విమ్స్ మెడికల్ సూపరిడెంటెంట్ రామ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకుకేరళ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈనెల 1న తేది ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. డాక్టర్ ఆర్.వి. కుమార్ ప్రముఖసి.టి.సర్జన్గా అందించిన విశిష్ట వైద్య సేవలు. అపూర్వ అనుభవాలను పరిగణలోనికి తీసుకొనిపై సంస్థకు అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగాడాక్టర్ ఆర్.వి. కుమార్ స్విమ్స్ యూనివర్శిటి ఫ్యాకల్టీ వైద్యులు. వివిధ విభాగాధిపతులు, సిబ్బంది శుభాకాంక్షలుతెలియజేశారు.

## దార్శనికులు వైయస్ రాజశేఖర్రెడ్డి

పాకాల, సెప్టెంబర్ 02, మనం న్యూస్: దార్శనికులు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డిమరియు ఆయన తో పాటు మరణించిన దళిత ఐఏఎస్ సుబ్రహ్మణ్యం, దళిత ఐపీఎస్ జాన్ వెస్లీ అని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కలికిరి నారాయణ స్వామి అన్నారు, శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి14 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి, రాష్ట్ర అభివృద్ధి లో చిరస్థాయిగా పై ముగ్గురు నిలిచిపోయారని కొనియాడారు.

# పిల్లలలో సృజనాత్మకత నైపుణ్యతను పెంపొందించాలి

- జాయింట్ కలెక్టర్
- నాణ్యమైన విద్య ద్వారా నిరుపేద విద్యార్థులకు సాధికారత కల్పించాలనే స్త్రూల్ ఫౌండేషన్ యొక్క లక్ష్యం
- జిల్లా విద్యా శాఖ అధికారి





తిరుపతిటౌన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : పిల్లలలో సృజనాత్మకత, నైపుణ్యతను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్టెమ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ఒక రోజు స్త్రూల్ ఫౌండేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెడ్ మాస్టర్స్ మరియు ఉపాధ్యాయులకు అంబాసడర్స్ గా చీఖూశ్రీశీటీవతీం పై అవగాహన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించేలా బోధన ఉండాలని హెడ్ మాస్టర్స్ మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం అంబాసడర్స్ గా చీఖూశ్రీశీటీవతీం పై అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్టెమ్ చీఖూశ్రీశీటీవతీం ప్రోగ్రామ్, విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్య-పరిష్కారం మరియు గాజువీ నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిందని అన్నారు. ప్రతి విద్యార్థి క్లాసులో విన్న పాఠాలను అర్థం చేసుకొని అమలు చేసే సృజనాత్మక గుణాన్ని కలిగించాలి అని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథమెటిక్స్ వంటి సబ్జెక్ట్స్పైన ఉపాధ్యాయులు అవగాహన పెంచుకొనే దిశగా విద్యార్థులకు పాఠాలు నేర్పించాలి అని అన్నారు. జీవితంలోని వివిధ రంగాలలో స్థిరమైన పరిష్కారాలను కనుగొనడం, అవసరమైన నైపుణ్యాలు మరియు మార్గదర్శకత్వంతో విద్యార్థులకు ముందు చూపు ఉండాలని తెలిపారు. ప్రపంచ సవాళ్లకు స్థిరమైన పరిష్కారాలను కనుగొనడంలో చోదక శక్తిగా విద్యార్థులు ఎదిగేలా సృజనాత్మకత కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలో అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తులు దాగి ఉంటారని ఆ నైపుణ్యతను విద్యార్థులు పెంపొందించుకొని వారి అడుగుజాడలో నడవాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నాణ్యమైన విద్య ద్వారా నిరుపేద విద్యార్థులకు సాధికారత కల్పించాలనే స్త్రూల్ ఫౌండేషన్ యొక్క లక్ష్యం అని అన్నారు. సిలబస్ లో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ను పాఠ్యప్రణాళికలో చేర్చడం జరిగిందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సైన్స్, టెక్నాలజీ, మ్యాథమెటిక్స్ పైన పూర్తిగా అవగాహన, ఆసక్తి కలిగించేలా బోధన జరగాలి అని తెలిపారు. సైన్స్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్పై సృజనాత్మకతతో బోధన అభ్యసనాలను కల్పించాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుడికి ఉండాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్పైన అవగాహన పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. స్త్రూల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ప్రోగ్రామ్ మంచి వేదికగా ఈరోజు ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మారుమూల గ్రామాలలో ఉన్న విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ పైన సరైన అవగాహన లేక ఉన్నత విద్యను వదులుకొని సులభంగా ఉండే ఇతర కోర్సుల వైపు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులకు సైన్సు టెక్నాలజీ మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల యొక్క ప్రాముఖ్యత తెలిసేలా బోధించడం మరియు ప్రోత్సహించేలా ఉపాధ్యాయులు ఉండాలని తెలిపారు. ప్రతి సిలబస్ లోనూ మ్యాథమెటిక్స్ మీద బేసిక్ నాలెడ్జ్ వచ్చేలా బోధించాలన్నారు. సృజనాత్మకతతో విద్యార్థులకు బోధించేలా ప్రభుత్వ ప్రయత్నాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్త్రూల్ ఫౌండేషన్ ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేయడశీ చాలా సంతోషంగా ఉందని తెలిపారు.స్త్రూల్ ఫౌండేషన్ డిప్యూటీ డైరెక్టర్ సీమ కుమార్ మాట్లాడుతూ 2002 లో స్థాపించబడిన స్త్రూల్ ఫౌండేషన్ ఒక భారతీయ అభివృద్ధి సంస్థ, ఇది ప్రతి సంవత్సరం 15 లక్షల మంది పిల్లలు మరియు వారి కుటుంబాల జీవితాలను ప్రభావితం చేస్తుంది అన్నారు. భారతదేశంలోని 25 రాష్ట్రాల్లోని 2,000 మారుమూల గ్రామాలు మరియు పట్టణ మురికివాడల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ, జీవనోపాధి మరియు మహిళా సాధికారతపై 400 కంటే ఎక్కువ ప్రాజెక్టను కలిగి ఉందని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులలో నాణ్యతను పెంచే మరియు అట్టడుగు స్థాయిలో దీర్ఘకాలిక ప్రవర్తనా మార్పును తీసుకురావడానికి సహాయపడే అధిక-ప్రభావ ప్రోగ్రామ్లను అమలు చేయడానికి వారు ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో మురికివాడలలో సమీప భవిష్యత్తులో పిల్లలు తమ ఆకాంక్షలను సాకారం చేసుకోవడంలో గాజువీ విద్యను ప్రభావితం చేయడమే కాకుండా నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ ప్రొఫెసర్ సత్యనారాయణ, స్త్రూల్ ఫౌండేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధలు వింటూ.. భరోసా కల్పిస్తూ

- సంక్షేమ పథకాలతో మిన్నంటిన సంతోషం
- ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం
- గడప గడపకు మన ప్రభుత్వంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



రామచంద్రాపురం, సెప్టెంబర్ 02, మనం న్యూస్: పల్లె ప్రజల బాధలు వింటూ.. నేనున్నాన్న భరోసా కల్పిస్తూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగింది. రామచంద్రాపురం మండలం వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి గ్రామంలో శనివారం గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధి దారులకు అందజేశారు. అలాగే అక్కడి సమస్యలను అడిగి తెలుసుకుని తన వెంట వచ్చిన అధికారులతో అక్కడికక్కడే సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నివాసముంటున్న కొంత మంది వయో వృద్ధులు తమకు పించన్లు రావడం లేదని చెప్పడంతో అందుకు గల కారణాలను అక్కడి డిజిటల్ అసిస్టెంట్ ద్వారా తెలుసుకుని రేషన్ కార్డుల్లో చోటు చేసుకున్న తప్పిదాల వల్ల రాలేదని, ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమంలో వాటన్నింటినీ సరిచేసి కొత్త పించన్లు పెట్టడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం నుంచి విడతల వారీగా కొత్త ఫించన్లు విడుదల అవుతున్నాయని, వచ్చిన వెంటనే ఇంటికి తీసుకువచ్చి ఇచ్చేలా అక్కడి పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లకు సూచించారు. అలాగే రేషన్ కార్డుల్లో తప్పిదాలను సరిచేయడం, గ్రామంలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఆలస్యం చేయరాదని సూచించారు. అడగకుండానే అన్నీ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డగా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలో హర్షిత్ రెడ్డి పట్ల గ్రామస్తులు ఆప్యాయతను చూపిస్తూ గడప గడపలో హారతి పట్టి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, మండల కన్వీనర్ వై చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇన్చార్జ్ గణపతి నాయుడు, ఎల్ వి పురం ప్రభాకర్ రెడ్డి, ముని రెడ్డి, పాంప్లెట్ భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 02, మనం న్యూస్: సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతి నగరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు .శనివారం ఉదయం 11 గంటలకి బైరాగి పట్టెడ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సు జాత బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి. హరినాథరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకిక వ్యవస్థను నాశనం చేసి హిందుత్వ వాదాన్ని ముందుకు తీసుకుని వచ్చి అనేక రాష్ట్రాలలో మతాలు కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలపై ప్రత్యక్షంగా దాడులు చేస్తున్నారని వాపోయారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నీ ఆదానీ అంబానీకి ధారాధత్వం చేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని దీనివలన దేశంలో నిరుద్యోగత పెరిగిపోయి భారతదేశ ప్రజలు మరింత పేదరికంలో కూరుకుపోతారని ఆవేదన చెందారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తీసుకొని వస్తామని చెప్పి అధికారం లేక వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ వారు చెప్పినట్లు జగన్మోహన్ రెడ్డి నడుచుకుంటున్నారని అన్నారు తర్వాత మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల ప్రజల మధ్య గొడవలు పెట్టి ప్రజా సమస్యలు పక్కన పెట్టి ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు బనాయించి నియంతృత్వ పరిపాలనలాగా వ్యవహరిస్తున్నారని వాపోయారు .నాలుగు సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో ఒక ప్రాజెక్టు గానీ కట్టలేకపోను కొత్త పరిశ్రమలు వచ్చిన పరిస్థితి లేదని అన్నారు .నవరత్నాల పేరుతో ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని వాపోయారు. అందుకనే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ పెద్ద ఎత్తున బస్సు జాత కార్యక్రమా న్ని చేపట్టి రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదిని అందులో భాగంగా ముగింపు సభ ఈనెల 8వ తేదీన తిరుపతి నగరంలో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ సభ నిర్వహిం చడం జరుగుతుం దని అన్నారు .ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె రామ కృష్ణ, రాష్ట్ర నాయకత్వం అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి. మురళి, నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, నదియా, ఉదయ్ కుమా ర్, నగర నాయకులు ఎం. శివ, ఎండి రవి, కేవై రాజా, శ్రీరాములు, రత్నమ్మ, రామచంద్రయ్య, సురేష్, హరిత, విజయ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు - 2023 వాహనసేవలు



తిరుమల, సెప్టెంబర్ 02, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 18 నుంచి 26వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందుకోసం సెప్టెంబరు 17న అంకురార్పణ జరుగనుంది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సెప్టెంబరు 12న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. వాహనసేవలు ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు జరుగుతాయి.17.09.2023 - ఆదివారం - అంకురార్పణ - రాత్రి 7 నుండి 8 గంటల వరకు.18.09.2023 - సోమవారం - బంగారు తిరుచ్చి ఉత్సవం - మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు.ధ్వజారోహణం(మీన లగ్నం) - సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల వరకు.పెద్దశేష వాహనం - రాత్రి 9 నుండి 11 గంటల వరకు.19.09.2023 - మంగళవారం - చిన్నశేష వాహనం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు.స్నపనతిరుమంజనం - మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు.హంస వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు.20.09.2023 - బుధవారం - సింహ వాహనం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు.స్నపనతిరుమంజనం - మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు.ముత్యపుపందిరి వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు.21.09.2023 - గురువారం - కల్పవృక్ష వాహనం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు.సర్వభూపాల వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు.22.09.2023 - శుక్రవారం - మోహినీ అవతారం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు.గరుడసేవ - రాత్రి 7 గంటలకు ప్రారంభం. 23.09. 2023 - శనివారం - హనుమంత వాహ నం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు. స్వర్ణరథం - సాయం త్రం 4 నుండి 5 గంటల వరకు. గజ వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు.24.09.2023 - ఆది వారం - సూర్యప్రభ వాహనం - ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు. స్నపన తిరుమంజనం - మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు. చంద్ర ప్రభ వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు. 25.09. 2023 - సోమవారం - రథోత్సవం- ఉదయం 6.55 గంటలకు. అశ్వ వాహనం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు. 26.09.2023 - మంగ ళవారం - పల్లకీ ఉత్సవం మరియు తిరుచ్చి ఉత్సవం - ఉదయం 3 నుండి 6 గంటల వరకు. స్నప నతి రుమంజనం మరియు చక్రస్నానం - ఉదయం 6 నుండి 9 గంటల వరకు. ద్వజావరోహణం - రాత్రి 7 నుండి 9 గంటల వరకు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చెవిరెడ్డి హర్షిత్



రెడ్డిపాకాల, సెప్టెంబర్ 02, మనం న్యూస్:శనివారం పాకాలమండలం గాదంకి పంచాయతీ గుడివారిపల్లి నందు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి అలాగే సుమారు 40 సంవత్సరాల నుంచి అధ్వానంగా ఉన్న రోడ్డుకు మోక్షం లభించింది. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గ్రామస్తులు ఈ సమస్యను కూడా తుడా చైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే 35 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులకు శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భూమి పూజ చేసారు.చిత్తూరు తిరుపతి జాతీయ రహదారి నుంచి గుడివారిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి



తిరుపతి, సెప్టెంబర్ 02, మనం న్యూస్:కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామి గారు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శనివారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మంత్రి ముందుగా ధ్వజస్తంభంకు మొక్కులు చెల్లించుకుని, శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల దేవుడు వైఎస్ఆర్

- కలవగుంట భరత్ రెడ్డి

తొట్టంబేడు, సెప్టెంబర్ 2, మనం న్యూస్: దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల దేవుడని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తొట్టంబేడు మండలం శివనాథపురం పంచాయతీ పరిధిలో గల జగనన్న కాలనీలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూల మాల వేసి జోహార్ వైఎస్ఆర్ అంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... విద్య, వైద్యం, ఉపాధి రంగాలను సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన స్థానం తెలుగు ప్రజల గుండెల్లో కలకాలం ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలోఏపీ డబ్ల్యూజేఎఫ్ ఆల్ ఇండియా కమిటీ కార్యదర్శి వీసీ వెంకటయ్య, ధనశేఖర్, మునిశేఖర్, రమేష్, తులసి, రఘు, పజల్, సోము, పవన్, కుమార్, సీనయ్య, చందు, ప్రతాప్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి

- ఆయన లేని లోటును తీరుస్తున్న సీఎం జగన్
- రాష్ట్రంలో ప్రజారంజక పాలన
- 14వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ ను స్మరించుకుందాం.. జోహార్ వైఎస్సార్
- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్: కళాశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి కనబరిచిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి యువతకు ఆదర్శమని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. శనివారం చంద్రగిరి, రామచంద్రాపురం మండలం నెన్నూరు, తిరుపతి రూరల్ మండలం మల్లంగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. విరివిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ మాట్లాడుతూ..దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 2003లో మండువేసవిలో 1460 కిలోమీటర్లు మేర పాదయాత్ర చేపట్టారన్నారు. ప్రజలతో మమేకమవడం. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి భరోసా ఇవ్వడం వంటివి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయన్నారు. విద్యుత్ కోతలతో సతమతమవుతున్న వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్ పథకం ప్రకటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రజారంజక పాలన కొనసాగించారని తెలిపారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వివరించారు. ఆయన లేని లోటును తనయుడు సీఎం జగన్ తీరుస్తున్నారని వెల్లడించారు. ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తు తరాలకు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, సీఎం జగన్ తరహాలో పాలన కొనసాగించాలనేలా మార్గదర్శకంగా నిలిచారని ప్రశంసించారు. ఆ మహానేత సేవలను నిరంతరంగా స్మరించుకుందామని పిలుపునిచ్చారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో చాగంటి కోటేశ్వరరావు




కాణిపాకం, సెప్టెంబర్ 2, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానము ఆస్థాన మండపం నందు శారద జ్ఞాన పుత్ర ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిచే ధార్మిక ప్రవచన ఉపన్యాసం నిర్వహించడం జరిగింది, ఈ ప్రవచన కార్యక్రమం నందు కాణిపాకం దేవస్థానం స్వామివారి విశిష్టత మరియు సంకటహర చతుర్థి వ్రతం విశిష్టత, వినాయక స్వామి విశిష్టత, తెలియజేయడం జరిగింది, దేవస్థానం చైర్మన్ మరియు ఈవో గారు, ఆస్థాన మండపం నందు వీరిని సన్మానించడం జరిగింది, మొదటిగా వీరు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రము, తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ శ్రీ మోహన్ రెడ్డి గారు, మరియు ఈ.వో వెంకటేశు గారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఏఈఓ కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, సూపరిండెంట్ రంగస్వామి, కోదండపాణి, సి.ఐ రవిశంకర్ రెడ్డి, కాణిపాకం ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- మొగరాల రోడ్డులో ఉన్న గుంతలకు మట్టి పోసి పూడ్చిన జనసేన పార్టీ నాయకులు



పాకాల, సెప్టెంబర్ 2, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని దామచెరువు, మొగరాలలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శనివారం పార్టీ మండల అధ్యక్షుడు తలారి గురునాథ్, జిల్లా కార్యదర్శి నాజీర్,జనసేన పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి ఘనంగా నిర్వహించారు. మొగరాల రోడ్డులో గుంతలు పడి సంవత్సరం కావస్తున్న పట్టించుకునే నాధుడే లేదు అని పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆ గుంతలకు మట్టి పోసి పూడ్చి మా సేవా గుణాన్ని చాటుకున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పవన్ కళ్యాణ్ జన్మదినం రోజున రక్తదానం, రోగులకు పండ్లు,రొట్టెలు,బిస్కెట్లు,పేదలకు అన్నదాన కార్యక్రమం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జనసేన నాయకులు మొగరాల,దామలచెరువులో భారీ కేక్‌ను ఏర్పాటు చేసి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పవన్ కళ్యాణ్ కాబోయే సీఎం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకర్గ ఐటీ కోఆర్డినేటర్ బాలగురప్ప,పాకాల మండల కార్యదర్శులు కేశవులు,చెంగల్ రాయులు,దేపా మోహన్, శ్రీలత, భాను ప్రసాద్, జనసేన నాయకులు వినోద్ కేశవులు, శేషయ్య, మోహన్ కృష్ణ, కిరణ్,అశోక్ కుమార్,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## మహానేతకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు

- నెమలిగుంట పల్లి గ్రామంలో అన్నదానం



రామచంద్రాపురం, సెప్టెంబర్ 2, మనం న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. రామచంద్రాపురం మండలం నెమలిగుంట పల్లి వద్ద మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభం చేసి అక్కడి ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మహానేత ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న జగనన్న పాలనలో జనం ఎంతో సంతోషంగా ఉన్నారని, ఆయన భాటలో తాము నడుస్తున్నం దుకు గర్వంగా ఉందన్నారు. తరాలు మారినా, యుగాలు గడిచినా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని జనం ఎన్నటికీ మరువలేరన్నారు. పేద వారికి ఆయన చేసిన మంచి పనులకు జనహృదయ నేతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాణి, మండల కన్వీనర్ వై చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇంచార్జ్ గణపతి నాయుడు, పంచాయతీ ఇంచార్జ్ సతీష్ రెడ్డి, నెన్నూరు డివిజనల్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,, మురళీకృష్ణారెడ్డి, పుష్పకాంతి రెడ్డి, దేవరాజు రెడ్డి, శంకర్ రెడ్డి కార్యకర్తల్లో పాల్గొన్నారు.

# గడప గపడలో సంక్షేమం.. సంతోషం

- ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ పలకరింపు
- మహానేత వైఎస్ఆర్‌కు చెవిరెడ్డి లక్ష్మి నివాళులు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్: గడప గడపలో జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు జనం గుండెలో సంతోషాన్ని నింపుతున్నాయి. గడప గడపలో సంక్షేమ వేడుకలు కనిపిస్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధిని బాధ్యతగా తీసుకుని అమలు చేస్తూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నేనున్నాను అన్న భరోసా కల్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం వెంట మేమంతా ఉంటామని హామీ ఇస్తున్నారు అక్కడి జనం. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి గడపలో ఆమెను ఆత్మీయంగా పలుకరిస్తూ హారతులతో సాదరంగా ఇంటి లోపలికి ఆహ్వానించారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలతో ఎంతో సంతృప్తిగా బ్రతుకుతున్నామని, గ్రామంలో అభివృద్ధి పనులు కూడా శరవేగంగా సాగుతున్నందున కొత్తగా తాము ఏలాంటి కోరికలు కోరడం లేదంటూనే పలువురు గ్రామ పెద్దలు కరోనా సమయంలో చెవిరెడ్డి చేసిన మేలును గుర్తుకు తెచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని చెవిరెడ్డి లక్ష్మి చేసిన విజ్ఞప్తికి అత్యధిక శాతం మంది మహిళలు తప్పకుండా ఆ బిడ్డను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మాట ఇచ్చారు. చెవిరెడ్డి కుటుంబానికి మేమంతా రుణపడి ఉన్నామని, ఆ బిడ్డను గెలిపించుకుని రుణం తీర్చుకుంటామన్నారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులుపేరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి చెవిరెడ్డి లక్ష్మి ఘన నివాళులు అర్పించారు. 14 వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకంటే మెరుగ్గా ప్రజల హృదయాలను గెలుచుకున్నారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పేరూరు పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీటీసీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పరందామరెడ్డి, చెంచుమోహన్ యాదవ్ , జానకిరామరెడ్డిలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సిఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



బంగారుపాలెం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధింతిని బంగారుపాలి మండలంలోని నాలుగు రోడ్ల కోడల సమీపమున వైయస్సార్ ఘనముగా పూలమాలవేసి పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. శనివారం ఈ సందర్భంగా ఎంఎస్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర దివంగత. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు ప్రజల కోసమే ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని అన్నారు. అంతకుముందు రాష్ట్ర పాలయ్యకిరి చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గ పరిశీలకుడు ఎం.వి కుమార్ రాజా. మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి.జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి.మండల వైయస్సార్ పార్టీ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి.జెకె.మిధున యువసేన అధ్యక్షులు జడ్పిటిసి సోమశేఖర్.కిషోర్ కుమార్ రెడ్డి. రాష్ట్ర ఈడిగ సంఘం డైరెక్టర్ ఎల్లప్ప. రాష్ట్ర కుర్వ సంఘం డైరెక్టర్ అమర్నాథ్.సింగల్ విండో అధ్యక్షులు దత్తిరెడ్డి.సర్పంచి సుబ్రమణ్యం. మండల బీసీల అధ్యక్షులు దొరసామి. ప్రకాష్ రెడ్డి. తోట శ్రీహరి. మండల ఎస్ఎస్సి అధ్యక్షులు నాగరాజా కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. మండల యూత్ అధ్యక్షులు జగదీష్. మాజీ సర్పంచి ఎంబి కృష్ణమూర్తి. స్థానిక సర్పంచి ఉమాదేవి.ఎంపీటీసీలు హేమచంద్ర. చాంద్ బాషా. జహీర. కోఆప్షన్ నెంబర్ అను. మొగిలి సర్పంచి భర్త శేఖర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు త్యాగరాజులు. మునంద్ర. భాస్కర్.రవి. ఎంపీటీసీ ఉషా వరదయ్య. పలురు వైయస్సార్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి 14.వర్ధంతిని ఘనముగా జరుపుకున్నారు. అనంతరం అరగొండ రోడ్ వెళ్లి కరిడి వారి పల్లి వైఎస్ఆర్ పార్టీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎం.వి కుమార్ రాజా మహానాడు తో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నంతకాలంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టే ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే తక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మార్కెట్ ఉపాధ్యక్షులు సర్దార్. పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జననేతకు ఘన నివాళి



సోమల, సెప్టెంబరు 2, మనం న్యూస్ : దివంగత జన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి పుంగనూరు నియోజకవర్గం ప్రజలు, నాయకులు ఘన నివాళులు సమర్పించారు. 14వ వర్ధంతి సందర్భంగా నియోజక వర్గంలోని మహా నేత నిలువెత్తు విగ్రహాలకు అలంకరణ లు చేశారు. నాయకులు పూజలు చేసి, పూల మాలలు వేశారు. తమ నేతకు జోహార్లు చెప్పారు. పేదలకు అన్నదానాలు చేశారు. సోమలలో నిర్వహించిన కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పాల్గొన్నారు. వీధి వ్యాపరస్తులకు ఉచితంగా సోలార్ లైట్లు అందజేశారు. స్థానిక నాయకులతో కలసి నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేశారు. పుంగనూరు లో సీనియర్ నాయకులు కొండవీటి నాగభూషణం, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషాలు నిర్వహించారు. పేద ప్రజల కోసం దివంగత నేత ప్రవేశ పెట్టిన పథకాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పిటీసీలు, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, సింగిల్ విండో ఛైర్మన్ లు, వాటర్ షెడ్ ఛైర్మన్‌లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేస్తా



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 2, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు హరినాథ్ అన్నారు. శనివారం భాకరాపేట స్థానిక విలేకరుల సమా వేశంలో మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు హరినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలుగా కృషి చేస్తున్నటువంటి తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట ముంగిట ఆర్థిక అభివృద్ధి వెలుగులు వికసిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ఆదర్శంగా నిలబెట్టారని అన్నారు. సంక్షేమ సౌలభ్యం కోసం వ్యక్తిగతంగా పలు సేవా కార్యక్రమాలు ఆయన చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తిరుగులేని మెజారిటీతో గెలుపొందుతారని ఆయన తన దీమాను వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలను బలోపేతం చేసేలా ఆయన కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థి విభా గానికి అధ్యక్షునిగా చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఎంపీపీ యుగంధర్ రెడ్డికి పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలను తెలియజేశారు. అనం తరం అధ్యక్షులు హరినాథ్ ను పలువురు తమ అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, సూరికుమరరెడ్డి, విజయ్, నాగేంద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా మూర్తి.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- ఎస్వీయూలో 14 వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ లెక్కల రాజశేఖరరెడ్డి



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్: మానవతా మూర్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజారెడ్డి అన్నారు. దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి కార్యక్రమం ఎస్ వి యు లో వైఎస్ఆర్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వీసీ రాజారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. విద్యారంగానికీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా మేలు చేశారని కొనియాడారు. లక్షలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన గొప్ప నేత అని గుర్తు చేసుకున్నారు. యూనివర్సిటీల్లో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని చెప్పారు. రిజిస్ట్రార్ హుస్సేన్ మాట్లాడుతూ.. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవీయ విలువలతో కూడిన పరిపాలన అందించారని అన్నారు. పాలకమండలి సభ్యురాలు ప్రొఫెసర్ భూమన సుగుణ రెడ్డి మాట్లాడుతూ. వైయస్ రాజశేఖర్ రెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన నేతని అన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న దురదృష్టకరమని చెప్పారు. పాలకమండలి సభ్యులు సీకాం సురేందర్ రెడ్డి, జ్యోతి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది రాజు, మురళి, శివా నంద రెడ్డి, సుబ్రమణ్యం, చంద్ర, నవీన్, నాగరాజు, లోకేష్, జగదీష్, రాజేంద్ర, విద్యార్థి నాయకులు మణి, ప్రశాంత్, ప్రదీప్, ఖేదర్, మధు నాయక్, సుబ్బు, భార్గవ్, వెంకటేష్, భూపాల్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




తిరుపతి, సెప్టెంబర్ 2, మనం న్యూస్: జనసేన పార్టీ వ్యవసాపకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఉదయం వైకుంటపురం ఆర్చ్ వద్ద భవన నిర్మాణ కార్మికులకు, ఆశ్రయ, నవ జీవన్ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు, పార్టీ ఆఫీస్ వద్ద రక్త దాన కార్యక్రమాలు, మరియు పలుసేవ కార్యక్రమాలు చేసి, బర్త్ డే కేకులను కట్ చేసి పెద్ద ఎత్తున జనసేనాని జన్మదిన వేడుకలు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, మరియు ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పవన్ కళ్యాణ్ గారి అభిమానులు ఒక పండగల ఈరోజు పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్నారని, మా పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపుమేరకు జనశ్రేణులఅందరూ పెద్ద ఎత్తున ప్రపంచవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని, రేపు రాబోయే 24 లక్షల్లో ఈ రాష్ట్రానికి కచ్చితంగా పవన్ కళ్యాణ్‌నే ముఖ్యమంత్రి అయ్యి తీరుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు, జనసేనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జనం గుండెల్లో సంక్షేమ మహానేత వైయస్సార్

- తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డికి నేతల నివాళులు
- వైఎస్సార్ సంక్షేమ పథకాలు స్మరించుకుంటున్న ప్రజలు, అభిమానులు



గోరంట్ల. సెప్టెంబర్ 02. మనం న్యూస్: ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వైఎస్సార్ అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా మహానేత సేవలను స్మరించుకుంటున్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గోరంట్లమండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గోరంట్ల మండల కేంద్రంలోని గుమ్మయ్య గారి పల్లి కూడలిలో మండల వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీలు నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మి సత్యనారాయణ, జడ్పిటిసి పాలే జయరాం నాయక్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మండల అగ్రిఅడ్వైజరి చైర్మన్ పోతుల రామక్రిష్ణారెడ్డి, జెడ్పీకో ఆప్షన్ డాక్టర్ భాష, సర్పంచ్ సరోజా నాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, మాజీ పట్టణ అధ్యక్షులు మేదర శంకర, సచివాలయ మండల కన్వీనర్ కసిరెడ్డి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వైయస్ఆర్ అమర్ రహే.. జోహార్ వైయస్ ఆర్ అంటూ మరుపురాని మహానేత సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అంటే గుర్తుకొచ్చేది వైయస్సార్అని, బడుగు బలహీన వర్గాలకు గూడునిచ్చి (ఇందిరమ్మ ఇళ్లు), ఫించనుతో వారికి ఆకలి తీర్చాడని, ఆరోగ్యశ్రీతో ఎందరికో పునర్జన్మ అందించాడని, ప్రజల హితం కోరిన వైఎస్ రాజశేఖరరెడ్డి మహానేత అయ్యారని, చెదరని చిరునవ్వుతో ప్రతి పేదవాడిని పలకరించే రాజన్న. కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలను శోక సంద్రంలో ముంచుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని ఆ దుర్ఘటనలో ప్రజలందరూ నిర్గాంత పోయారని, తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయతీగా, నిబద్ధతతో కషి చేసిన వ్యక్తి వైఎస్సార్. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం కల అనుకుంటే. దాన్ని సైతం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారు. ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీ పుత్రులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వరం కల్పించిన ఘనుడు వైఎస్సార్. నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగావకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం. పండుటాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు. తినే అన్నం మెతుకుల్లో, ఆయన కట్టించిన ఇందిరమ్మ ఇల్లు, జనం కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయారు. దేశానికి వెన్నెముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జలయజ్ఞం ఆరంభించారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు అండగా నిలిచారు. రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతు కుటుంబాల్లో వెలుగులు నింపారు. పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాదధించి 2004 మే నెలలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన వైఎస్సార్.2 రూపాయలకే కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, 108 (అంబులెన్స్ సర్వీసులు), ట్రిపుల్ ఐటీల ఏర్పాటు సహా ఎన్నో ప్రజాప్రయోజన శ్రీకారం చుట్టారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోసింగల్ విండో అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ,శివశంకర రెడ్డి, పాలసముద్రం సర్పంచులు, అశ్వర్థ రెడ్డి గంగప్ప, చాపట్ల మనీ శివారెడ్డి, ఎంపీటీసీ సోమశేఖర్ పాలకవర్గం సభ్యులు రంగారెడ్డి, అబ్దుల్, సుభహాన్ సాబ్, హిదాయతుల్లా అతావుల్లా రమేష్ బాబు, గంగాధర్, సోషల్ మీడియా షేక్ నబీరసూల్, సుధాకర్ రెడ్డి, వెంకట శివా రెడ్డి, వీరనారాయణ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రఘునాథ రెడ్డి, లక్ష్మి నారాయణ యాదవ్, చంద్ర మౌళి, సుధాకర్, సనాఉల్లా తదితర వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం

- నిరుపయోగంగా బస్ షెల్టర్




ఓబులదేవర చెరువు, సెప్టెంబర్ 02, మనంన్యూస్ : కదిరి హిందూపురం బెంగళూరు ప్రయాణం కొరకు నిత్యం వందలాది మంది ఓబుల దేవర చెరువు బస్టాండ్‌లో వేచి ఉంటారు. అప్పట్లో ప్రయాణికుల కష్టాలను మండల ప్రజలు ప్రయాణికులు పల్లె రఘునాథ్ రెడ్డి దష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన ప్రయాణికుల సౌకర్యార్థం వీరికి కూర్చోవడానికి, నిలుచుకోవడానికి 2015లో అప్పటి పుట్టపర్తి శాసనసభ్యులు చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్ షెల్టర్ నిర్మించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. అప్పట్లో ప్రయాణికులు కూడా వెళ్లి కూర్చునేవారు. కానీ నేడు అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు అది ఒక డంపు యార్డు లాగా ఆ బస్సు సెంటర్‌లో చెత్త చెదారం ఎక్కువగా ఉండడంతో మందుబాబులకు నిలయంగా కూడా మారింది. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో కొంతమంది అక్కడే మల, మూత్రాలు విసర్జన గావిస్తుండడంతో కంపు కొడుతూ ఉండడంతో అక్కడికి వెళ్లి నిల్చోవాలంటేనే ప్రయాణికులు జెంకుతున్నారు. దీంతో నిలబడ్డానికి చోటు లేక ప్రయాణికులు పూల అంగళ్ళ ముందు, కిరాణా కొట్టుల ముందు నిల్చవలసిన పరిస్థితి ఏర్పడింది, ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి ఈ బస్సు షెల్టర్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రయాణికులకు ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

## రీ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఎం గౌతమి



రాప్తాడు, సెప్టెంబర్ 02, మనం న్యూస్: స్పెషల్ సమ్మర్ రివిజన్ – 2024లో భాగంగా చేపడుతున్న రీవెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం రాప్తాడు మండలంలోని మరూరు, రామనేపల్లి గ్రామాల్లో స్పెషల్ సమ్మర్ రివిజన్–2024లో భాగంగా చేపడుతున్న రీవెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 6, 2022 తేదీ నుంచి ఆగస్టు 9, 2023వ తేదీ వరకు వచ్చిన డెత్, షిఫ్టింగ్ కేసులు అన్ని రీవెరిఫికేషన్ చేయడం జరుగుతోందన్నారు. జనవరి 6, 2022 తేదీ నుంచి ఆగస్టు 9, 2023వ తేదీ వరకు జిల్లాలో 96,153 డిలీషన్ క్లెయిమ్స్ రావడం జరిగిందని, వాటిని తిరిగి పరిశీ లన చేయడం జరుగుతోందని తెలిపారు. రీవెరిఫికేషన్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని, డెత్, షిఫ్టింగ్ కేసులన్నీ బిఎల్‌ఓలు రీవెరిఫికేషన్ చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా రీవెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిర్దేశిత గడువులోపు రీవెరిఫికేషన్ పూర్తిగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మరూరు, రామనేపల్లి గ్రామాల్లో తొలగించిన డిలిషన్స్‌కు సంబంధించి నిబంధనలు సక్రమంగా ఫాలో అయ్యారా లేదా, తొలగించిన పేర్లు గల వారి ఇంటి ఓనర్లు, బంధువులను పిలిచి మీ ఇంట్లో తొలగించిన పేర్లు మీ అంగీకారంతోనే తీసివేశారా అంటూ రీవెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీఓ మధుసూదన్, ఈఆర్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ లక్ష్మి నరసింహులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు




ధర్మవరం, సెప్టెంబర్ 02. మనం న్యూస్ :జనసేన పార్టీ అధినేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాల్లో భాగంగా తొలుత భారీ కేకును కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని తారకరామాపురంలోని బీసీ బాలుర వసతి గహం హాస్టల్ నందు 140 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, హాస్టల్ రూములోకి 10 ఫ్యాన్లు చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం హాస్టల్లోని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ లేదు అన్న విద్యార్థుల సమస్యను విన్న చిలక మధుసూదన్ రెడ్డి త్వరలో మినరల్ వాటర్ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ధర్మవరంలో నూతనంగా నిర్మిస్తున్న జనసేన పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు పెద్ద ఎత్తున సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి, వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను వచ్చి చిలకమ్మా రెడ్డి సమక్షంలో ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ టౌన్‌కి చెందిన 30 మంది పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. పార్టీ చేరిన వారిలో డాక్టర్ గోవిందు, పెద్దన్న, భాష, ఓబుళపతి, సీన, ఖలీల్, రామస్వామి, రమణయ్య, రవి, పవన్ కుమార్, జాన్ బాషా, శ్రీరాములు, స్టూడియో అలీ తోపాటు పోతుకుంటకు చెందిన పదిమంది దేరంగుల ప్రకాష్, సాకే అనిల్ కుమార్, రాజా, ప్రకాష్, షేక్ బాషా, రాయుడు, శివ తదితరులు పార్టీలోకి చేరారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ, తమ సమస్యలపై పరిష్కారాన్ని కూడా చూపుతుందని తెలిపారు.

# దివంగత నేతకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే



కదిరి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కదిరి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల దివంగత మహానేత కీ.శే. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మహానేతకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దివంగత మహానేత కీ.శే. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోవడం మనకు తీరని లోటు అని అన్నారు. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మహానేతగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు, అని అన్నారు,వారు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాల వ్యవధిలోనే ప్రజల గుండెలో అతుక్కుపోయే విధంగా అనేక కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు. జల యజ్ఞం పేరుతో ప్రతి బీడు భూమి సస్యశ్యామలం చేసే విధంగా హంద్రీనీవా కాలువల ద్వారా నదుల అనుసంధాన్ని చేపట్టారన్నారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసి అధికారం చేపట్టిన వెంటనే ఉచిత విద్యుత్తును అందజేసి రైతులకు చేదోడుగా నిలిచారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేదవారి ప్రాణదాతగా నిలిచారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో కార్యక్రమాలతో ప్రజలలో స్థానం సంపాదించుకున్న నాయకుడయ్యాడు. వారి తనయుడిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రిగారి కంటే రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల శ్రేయస్సు కోసం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ను తీసుకొచ్చారని, ఈ వ్యవస్థల ద్వారా ప్రతి పేదవారికి మంచి చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్నారన్నారు. ఆనాడు తాను చెప్పిన విధంగా కులం చూడం మతం చూడం వర్గం చూడం పార్టీలను చూడం అన్న మాటకు కట్టుబడి మరి ఈనాడు రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను వాలంటీర్ల ద్వారా అందజేయడం జరుగుతున్నదన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో నిరంతరం ప్రజల్లో ఉండే విధంగా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం ఒకవైపు అభివద్ధి ఒకవైపు రెండిటిని రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో అమలు పరుస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మహానేతగా తన తండ్రి ప్రజల గుండెల్లో ఏవిధంగా స్థానం సంపాదించుకున్నారో అదేవిధంగా ప్రజా నేతగా జగన్మోహన్ రెడ్డి స్థానాన్ని పదిలం చేసుకున్నారన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడికి ప్రజలంతా ఎల్లవేళలా తోడుంటారని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, జెసిఎస్ ఇన్చార్జులు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోద రులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, కన్వీనర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, మహానేతకు నివాళులర్పించారు.

## విద్యార్థులూ.. చైతన్యమే మీ ఆయుధం : ఎస్ఐ శ్రీనివాసులు



చిలమత్తూరు, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : విద్యార్థులు ఎల్లప్పుడూ చురుకుగా, చైతన్యవంతంగా ఉంటే మంచి స్థాయికి చేరుకొంటారని స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. విద్యార్థి దశలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటూనే వ్యక్తిగత జీవితంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర వ్యక్తులు తమతో ప్రవర్తించే విధానంపై ఒక అవగాహన ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమన్నారు. బాల్య వివాహాలవల్ల జీవితం నాశనమవుతుందన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. దిశా యాప్ గురించి వివరించారు. ఆపదలో ఉన్నప్పుడు 112, 1098 నెంబర్లకు కాల్ చేసి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎస్ఐ, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ బస్సు యాత్రకు ఘన స్వాగతం



దేవనకొండ, సెప్టెంబర్ 02. మనం న్యూస్ : సిపిఐ దేవనకొండ మండల కార్యదర్శి నరసరావు మాట్లాడుతూ సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలో భాగంగా దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు బస్సు యాత్రలో వస్తున్న రాష్ట్ర నాయకత్వానికి ఘన స్వాగతం పలికారు. దేవనకొండ సిపిఐ పార్టీ మండల బందం. కార్యకర్తలతో ఆలూరు మండల కేంద్రంలో జరుగుతున్న వేదావతి గర్జన సభకు తరలిన సిపిఐ శ్రేణులు దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు హమాలి ఆటో వ్యవసాయ కూలీలు కార్మికులు సిపిఐ కార్యకర్తలు వందలాదిగా బాణాసంచా కాలుస్తూ కుల వర్షం కురిపిస్తూ బస్ యాత్రలో వస్తున్న నాయకులకు ఘన స్వాగతం పలికారు.

## 8వ రోజు కొనసాగిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

కర్నూలు,సెప్టెంబర్ 2,మనం న్యూస్ : పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపిఎస్పీ 2 వ బెటాలియన్‌లో 8 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్, జిల్లా ఎస్పీ జి. కష్ణ కాంత్ ఐపియస్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ పర్యవేక్షించారు. శనివారం 800 మంది అభ్యర్థులకు గాను 550 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 500 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 439 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 439 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 293 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్‌లో 439 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. గమనిక ఈవెంట్స్‌కు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ మార్కు లిస్టలతో పాటు 3 సెట్స్ జిరాక్స్ కాపీలు (గెజిటెడ్ సంతకంతో)ఖచ్చితంగా తీసుకురావాలి. ఒరిజినల్ మార్క్ లిస్టులకు లామినేషన్ చేయించి ఉంటే జాగ్రత్తగా తొలగించుకొని రావాలని కంప్యూటర్‌లో సర్టిఫికెట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయడానికి వీలుగా ఉంటుందని జిల్లా ఎస్పి శ్రీ జి. కృష్ణ కాంత్ ఐపీఎస్ గారు తెలిపారు.

# మతోన్మాద మోడీని గద్దె దింపాల్సిందే

- అరాచక పాలన చేస్తున్న జగన్‌ను ఇంటికి సాగనంపుదాం
- దోపిడీ దొంగల పాలన నుండి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




పత్తికొండ, సెప్టెంబర్ 02. మనం న్యూస్ : మతో న్మాద మోడీని, అరాచక పాలన జగన్ ను గద్దెదించి,ఇంటికి సాగనంపుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ పిలుపునిచ్చారు.రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అంటూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ తలపెట్టిన బస్సుయాత్ర శనివారం పత్తికొండకు చేరు కుంది. సిపిఐ ప్రజాసంఘాల నాయకులు భారీ స్కూటర్ ర్యాలీతో బస్సు యాత్రకు స్వాగతం పలికారు. తేరు బజార్ సర్కిల్ నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి, అంబే ద్కర్ సర్కిల్ కూడలిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. బహిరంగ సభను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, వంద రోజులలోపు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెప్పిస్తామని హామీ లు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ప్రజలపై విపరీతమైన భారాలు మోపడం జరిగిందన్నారు. మోడీ 9 ఏళ్ల పాలనలో భారత దేశాన్ని మత ప్రాతిపదికగా విభజిస్తూ, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెడుతూ, మహిళలు, మైనారిటీ వర్గాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి పెను ప్రమాదం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పోలీసులను అడ్డం పెట్టుకుని అరాచక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మద్యంపై వచ్చిన ఆదాయం నేరుగా సీఎం జగన్ తాడేపల్లి ప్యాలస్ కు జమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ ప్రాజెక్టు కు రెండు కోట్లు ఖర్చుపెట్టి గేటు పెట్టలేని దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఊసే లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడంలో సీఎం జగన్ విఫలమయ్యారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, పి.రామచంద్రయ్యలు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న మోడీ, జగన్ లను 2024 ఎన్నికలలో ఇంటికి సాగనంపి, రాష్ట్రాన్ని- దేశాన్ని కాపాడుకుందాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా జిల్లాలో 106 చెరువులకు నీళ్లు నింపాలన్నారు. బహిరంగ సభ ప్రాంగణంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో అలరించారు. సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు పెంచలయ్య, చంద్ర నాయక్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు రసూల్, మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, రంగన్న, మద్దిలేటి శెట్టి, సిపిఐ ప్రజాసంఘాల జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి నది జలాలతో అభిషేకం

కోసిగి, ఆగస్టు 02. (మనం న్యూస్) : మండల కేంద్రం కోసిగిలోని కడపాళెం వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామికి తుంగభద్ర నది జలాలలో భక్తులు అభిషేకం గావించారు. ఏటా శ్రావణ మాసం మూడవ శనివారం రోజున సంప్రదాయ బద్ధంగా భక్తులు మొక్కుబడిగా స్వామి వారికి గ్రామం నుంచి 100 మందికి పైగా భక్తులు మండలంలోని సాతనూరు గ్రామ సమీపంలో తుంగభద్ర నది పాదయాత్రగా వెళ్లి అక్కడ పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి పూజలు చేసి అక్కడి నుంచి నీటి బిందెల్లో నది జలాలను మోసుకుని మేళతాళాలతో పాదయాత్రగా తిరిగి సాయంకాలం స్వగ్రామంకు చేరుకున్నారు. నది జలాలతో స్వామి వారికి అభిషేకం చేసి పూజలు చేసుకుని, టెంకాయలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించారు. మరి కొందరు భక్తు లు కోసిగి కొండపై వెలసిన తిమ్మప్ప స్వామికి చెంతకు వెళ్లి అక్కడి నది జలా లతో అభిషేకం చేసి పూజలు చేశారు. అలాగే గ్రామంలో కొలువుతీరిన దేవతలు ఈశ్వర దేవాలయం. మార్కండేయ స్వామి, గీతామందిరరం, ఆలుకూరప్ప, మారెమ్మ దేవి, రామక్క మ్మ దేవి, రామాలయం తదితర గ్రామాల్లో దేవాలయాల్లో దేవతలకు నదిజలాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. వర్షాలు సంవద్ధిగా కురిసి, పాడిపంటలతో అందరూ సుఖసంతోషాలతో దీవించాలని వేడుకున్నారు.

# కమనీయం శ్రీ రాఘవేంద్రుని మహా రథోత్సవం

- శ్రీ మఠంలో ఉత్తరారాధన వేడుకలు
- హెలికాప్టర్‌తో పూల వర్షం
- భక్త జన సంద్రంగా మంత్రాలయం





మంత్రాలయం, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : పవిత్ర తుంగా తీరంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా,శనివారం ఉత్తరారాధన వేడుకలు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్నికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా, స్వామి పూర్వావతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు వివిధ ప్రత్యేక పుష్పాలతో అలంక రించి ప్రత్యేక హారతి ఇచ్చారు. స్వామి వారిని శ్రీ మఠం నుంచి వేద సంస్కృతి పాఠశాల వరకు పల్లకీలో ఊరేగించి పూజలు చేశారు. అక్కడి నుంచి శ్రీ మఠం చేరుకున్న శ్రీ ప్రహ్లాద రాజుకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు వసంతోత్స వం నిర్వహించి రంగులు జల్లుకున్నారు. అనంతరం స్వామి వారిని మహా రథంపై ఉంచి అశేష భక్త జన కోలాహలం మధ్య, మహిళా భక్తుల భజనా కీర్తనలు, నత్యాలు, యువకుల వివిధ విన్యాసాలు, భక్తుల వివిధ వేషధారణలు, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ జయె రాఘవేంద్ర అంటూ గగన వీధిలో నుంచి హెలికాప్టర్ తో పూల వర్షం కురిపిస్తూ, అశేష భక్తుల హర్ష ద్వనుల మధ్య పుర వీధుల్లో ఊరేగుతూ, శ్రీ రాఘవేంద్ర కూడలి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరిగి మహా రథోత్సవం శ్రీ మఠం చేరుకుంది. మహా రథోత్సవం సందర్భంగా మంత్రాలయం భక్త సంద్రంగా మారింది. మహా రథోత్సవం తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు తండోపతం డాలుగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పీఠాధిపతుల పూర్వాశ్రమ తండ్రి రాష్ట్ర పతి అవార్డు గ్రహీత, పండిత కేసరి,పూర్వాశ్రమ పుత్రుడు అప్రమేయ, శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్కె శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజా చార్, ద్వారపాలక అనంతాచార్, ప్రకాష్ స్వామి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్, జే. ప్రహ్లాద గిరి స్వామి తదితర మఠం అధికారులు, పండితులు, అర్చకులు, సిబ్బం ది, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కౌతాళం, సెప్టెంబర్ 02, (మనం న్యూస్ ): జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న అని జన సైనికులు తెలిపారు.ఈ కార్యక్రమం జనసేన పార్టీ సహకారంతో చేయడం జరిగిందని ఈ రక్త దాన శిబిరంలో చాలా మంది సభ్యులు పాల్గొని రక్తం ఇవ్వడం జరిగింది. పార్టీ ఆదేశాల బట్టి పవన్ కళ్యాణ్ సూత్రాల ద్వారా అభిమానంతో ఈ మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందకరం అని నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మన్న కౌతాళం మండల అధ్యక్షులు రామాంజనేయులు మరియు తోవి జనసైనికులు సుమిత్ర, రాజేష్, ఆనంద్, విరప్ప, మగ్రి స్వామి, శివ, సురేష్, మాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరం జన సైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## పేదలకు వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివి

- కొత్త కాపు మధుసూదన్ రెడ్డి



దేవనకొండ, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెర్నేకల్ గ్రామంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం అధికారంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యన పేద ప్రజలకు ఆకలిని తీర్చడం కోసం 2 రూపాయలకు కిలో బియ్యం,రైతును రాజును చెయ్యడానికి ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడం ,చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పూర్తి రియంబర్సమెంట్ ఇవ్వటం జరిగిందన్నారు. మహిళలకు ప్రతి ఇంటిలో ఎందరు అర్హులు ఉంటే అందరికీ పెన్షన్లు, ప్రత్యేకంగా మహిళలకు అభయ హస్తం పెన్షన్లు, ప్రతి పేదవాడికి జీవిత బీమా కల్పించడం జరిగిందన్నారు. పేదవాడికి వైద్యం కోసం ఆరోగ్య శ్రీని అందుబాటులోకి తెచ్చి పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు.108 ద్వారా ప్రజలను అత్యవసర పరిస్థితుల నుండి కాపాడి ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో తనయుడు వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత రాష్ట్రా ముఖ్యమంత్రి కూడా చెరగని ముద్ర వేసుకుంటూ ముందుకు నడిపిస్తున్నారున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర, మరియు వైసి పి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్

- మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



నందికొట్కూరు ప్రతినిధి, ఆగస్టు 02, (మనం న్యూస్) : ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చేసి వాటిని అమలు చేసి రాష్ట్రంలో ప్రజలకు రైతన్నలకు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాల్లో అభివృద్ధి చేసి నేడు రాష్ట్ర ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నంది




కొట్కూరు మాజీ శాసనసభ్యులు లబ్బి వెంకటస్వామి పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే నందికొట్కూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కర్నూల్ రహదారిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్సార్ అంటూ నివాళులర్పించారు. అనంతరం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చేసి వాటిని అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా రాష్ట్రాన్ని దేశంలోని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహనీయుడు అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిర్మించి ఎడారిగా ఉన్న ప్రాంతాలను సస్యశ్యామలంగా మార్చిన మహనీయుడు డాక్టర్ వైయస్సార్ అన్నారు నేడు రాష్ట్రంలో రైతన్నలు పచ్చని పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలంటే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష,నందికొట్కూరు ఎంపీపీ మురళీకష్ణ, ఓంకార్ రెడ్డి రెడ్డి, జూపాడుబంగ్లా సహకార సొసైటీ చైర్మన్ వై వి రమణ, వైకాపా వార్డుల ఇన్చార్జిలు మందడి రవీంద్రారెడ్డి, వి ఆర్ శ్రీనివాసులు, పాతకోట రమేష్, శేఖర్, కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, లాలు మోహన రవిశంకర్, వరప్రసాద్, వైకాపా నాయకులు సగినెల అచ్చన్న, మారుతీ నగర్ ఏసన్న, నాగరాజు, శేఖర్, శ్రీ నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం

- వేదావతి ప్రాజెక్టును నిర్మించండి
- నియోజకవర్గంలో రోడ్లు అధ్వానం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ



ఆలూరు, ఆగస్టు 02 మనం న్యూస్: : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అప్పులు ఊబిలో కూరుకుపోయిందని, గుజరాతీలకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ చేపటిన బస్సుయాత్ర శనివారం ఆలూరు పట్టణానికి చేరుకుంది. ముందుగా పట్టణంలో నిర్వహించిన బస్సు యాత్ర రోడ్ షోలో బైక్ ర్యాలీ, గురవయ్యల నత్యం, ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దొంగల ముఠాగా ఏర్పడి, ఇసుక, భూకబ్జా, మైనింగ్, మద్యంపై వచ్చిన దోపిడీ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెసకు చేరుతోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజల నుండి దోచుకున్న సొమ్మును తిరిగి సంక్షేమం పేరుతో వారికే ఇస్తున్నారని, మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలుగా దోచుకొని దాచుకోవడానికే వారు పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు. ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును సిపిఐ పోరాడి సాధిస్తే మంత్రి జయరాం నిర్మించడంలో విఫలమయ్యాడన్నారు. కాంట్రాక్టర్ చేసిన పనులకు డబ్బులు కూడా చెల్లించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని ఇది రైతు ద్రోహి ప్రభుత్వం అన్నారు. ఆలూరు రైతులకు, ప్రజలకు వేదావతి ప్రాజెక్టు ఒక కలగా మారిందన్నారు. నాకున్నాడు మొగుడు అన్నట్లు పేరుకే మంత్రి జయరాం అని, డోన్ మంత్రి బుగ్గన రాజారెడ్డి నియోజకవర్గంలో రోడ్లు, నీళ్లు, మల్టిస్పెషాలిటీ ఆసుపత్రులు, అలాగే 8 కోట్లతో గెస్ట్ హౌస్ లు నిర్మిస్తుంటే మన మంత్రి జయరాం నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. అభివద్ధి కోసం పాటుపడాలన్నారు. హొళగుంద మండలంలో రోడ్లు బాగలేవని ఆర్టీసీ బస్సులు నిలిచిపోయిన చరిత్ర మంత్రికే దక్కిందన్నారు. సామాన్యులకు రక్షణ కవచంగా ఉండే ఎర్రజెండా ను ఆలూరులో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేస్తున్నామని సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేశు, పి.రామచంద్రయ్య, ఏపీ మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్రబాబు, లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శివారెడ్డి, జాన్సన్ బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శేఖర్, ఏపీ ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, పెంచలయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మునెప్ప, రసూల్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, భాస్కర్, రామకృష్ణారెడ్డి, విరుపాక్షి, భూపేష్, ఏఐవైఎఫ్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు కారుమంచి, శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షబ్బీర్ భాష, సోమన్న, ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు, మారెప్ప, నరసరావు, వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## పెంచిన నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు తగ్గించాలి

గోనెగండ్ల,సెప్టెంబర్ 2 (మనం న్యూస్): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను, పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం గోనెగండ్ల లోనీ ఒకటవ, రెండవ, మూడవ,నాలుగవ గ్రామ సచివాలయాల్లో పంచాయతీ అధికారులకు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యం డి ఆనంద్ బాబు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను రెండింతలు మూడింతలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిందనీ అన్నారు. పెంచిన ధరలను అదుపు చేయడంలో కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. రాష్ట్రంలో కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై మరింత భారం వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, గ్రామస్థాయిలో త్రాగు సాగునీటి సమస్యలు పరిష్కరించాలని, అలాగే పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే వంట గ్యాస్ రూ 400 రూపాయలకు అందించాలన్నారు.ధరల నియంత్రణ కోసం స్థిరీ కరణ నిధిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనం తక్షణ విడుదల చేయాలన్నారు.రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్ల బిగించడానికి వెనక్కి తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 4న గొనేగండ్ల లోని ఎంపిడిఓ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దండు కాజా,నాయకులు బి. కరుణాకర్, మారేష్, ఈశ్వరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం



పత్తికొండ, సెప్టెంబర్ 2 మనం న్యూస్: దివం గత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వైఎస్ ఆర్సిపి పార్టీ జిల్లా నాయకులు పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం డా క్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి14వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ పట్టణములో చక్రాల రోడ్డు నందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చే శారని ముఖ్యంగా పేద ప్రజలకు విద్య .వైద్యం ఉచితంగా కల్పించారు అలాగే ఇల్లులేని నిరుపేదలకు ఇంటి సౌకర్యం కల్పించర న్నారు పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో మహానుభావుడిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. అనంతరం శ్రీ శారద వద్ధాశ్రమం నందు వ ద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, సరోజ,వార్డు మెంబర్లు బోడా సావిత్రి, లైట్ నాగరాజు, గోవిందరాజు, మాజీ ఉప సర్పంచ్‌కే కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గణపతి ,చక్రాల లక్ష్మీకాంత్ రెడ్డి, పులికొండ రామా నాయుడు,సాబ్దిన్ నూర్ భాషా, శివ, సేవా దళ్ సభ్యులు తదితరు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి



పత్తికొండ సెప్టెంబర్ 02, మనం న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమం త్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి14 వ వర్ధంతి పత్తికొండ పట్టణంలో వైఎస్ ఆర్సీపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు శనివారం పట్టణంలో పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపిపి. నారాయణదాసుల ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి జోహార్లు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పని చేసిన రోజులలో ఎంతో పేరు ప్రఖ్యాత తీసు కొచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రె డ్డిదే అని అదే బాటలో తనయుడు ఎపి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే బాటలో పయనిస్తున్నారని అన్నారు.

## రైతు బాంధవుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి



కోసిగి,సెప్టెంబర్ 02, మనం న్యూస్ : మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల ఇంచార్జ్ మురళి రెడ్డి ఆధ్వర్యంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి వేడుకలు కోసిగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి మండల కేంద్రంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నందు ముందుగా వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్సిపి నాయకులు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని అభివద్ధి పథంలో తీసుకొని రావటానికి శాయశక్తులా కషి చేసి అభివద్ధి పథంలో నడిపించే వాడని రైతులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరు లబ్ధి చేకూర్చేలా చూశారని ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్కరు కు వైద్యం అందేలా చూశారని, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నీటిని వధా చేయకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతులకు పంటలకు నీరు అందజేయటం ,ఉచిత విద్యుత్ ఇచ్చిన మహనేత అని జిల్లాల పట్టణాల గ్రామాలకు త్రాగునీరు అందించడంతో పాటు, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వాహనాలను ప్రజల అవసరాలకు ఏర్పాటు చేసిన మహనీయుడు అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనులే నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని ఎప్పటికీ ఆయన ప్రజా బంధువుగా నిలిచిపోతారన్నారు. తండ్రి బాటలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా రెట్టింపు ఉత్సాహంతో పాలన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు నాడిగేను నరసింహులు, మండల కన్వీనర్ బెటన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి దళవాయి మంగమ్మ, జగదీష్ స్వామి,నాడిగేని నాగరాజు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బుల్లి నర్సింలు, సౌకత్ ఆలి, వైఎస్ ఆర్సిపి పార్టీ శ్రేణులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్‌లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

- మాజీ సర్పంచ్ రాజన్న

దేవనకొండ, సెప్టెంబర్ 02 మనం న్యూస్ : ప్రజల గుండెల్లో కొలువైన మహానేతణతీ వైస్ రాజశేఖర్ రెడ్డి14వ వర్ధంతి సందర్భంగా తేర్నెకల్ గ్రామంలో వైస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తేర్నెకల్ గ్రామ మాజీ సర్పంచ్ బి రాజన్న. మాజీ ఉప సర్పంచ్ జి .సత్యరాజు గారు నాయకులు. విద్యాకమిటి చైర్మన్ వెంకప్ప.వైస్ చైర్మన్ భర్త ఎం సుధాకర్ వైస్సార్సీపీ నాయకులు సందప్ప రాముడు. బి మనోహర్. హనుమంతు. పుల్లపురం కిష్టన్న. పెద్దయ్య. సుందరాజు. రవి. కొట్టం శ్రీను హాసన్ సాహెబ్. భాస్కర్ వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులం కోఆర్డినేటర్‌గా డాక్టర్.శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



కర్నూలు, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కర్నూలు ,నంద్యాల జిల్లాలకు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకులం విద్యాసంస్థల కో ఆర్డినేటర్‌గా డాక్టర్ ఐ. శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల శ్రీదేవి బదిలీపై తూర్పు గోదావరికి వెళ్లారు, అయితే ఐదు నెలల అనంతరం తిరిగి కర్నూలు నంద్యాల జిల్లాకే పోస్టింగ్ ప్రిన్సిపల్ సెక్రటేరియట్ ఆర్డర్స్ జారీ చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



నందికొట్కూరు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామంలో శనివారం టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జయసూర్య ఆధ్వర్యంలో రైతులు సబ్ స్టేషన్ ముట్టడి చేశారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ పగటి పూట తొమ్మిది గంటల కరెంటు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బావుల కింద బోర్ల కింద వేసిన పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు పగటిపూట తొమ్మిది గంటల్లో కరెంటు ఇచ్చేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, తెలుగు యువత ప్రభు కుమార్, సిపిఎం రైతు సంఘం నాయకులు రాజు, వెంకటేశ్వర్లు, రంగస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



బేతంచర్ల, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : వైసీపీ మండల కన్వీనర్ మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి కుమారుడు లోకేశ్వర్ రెడ్డి వివాహ ముహూర్తానికి సిహెచ్ లక్ష్మిరెడ్డి గృహం కి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనగర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు బిజ్జం పార్థసారధి రెడ్డి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పాల్గొన్నారు

## పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్




నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని టి.టి.డి కల్యాణ మండపంలో పైపాలెం కష్ణ మూర్తి గారి కుమారుడి వివాహా వేడుకల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే సాయిబాబ దేవాలయ కల్యాణ మండపం నందు రమణ గారి కుమారుడి వివాహా వేడుకల్లో పాల్గొన్నారు అనంతరం కొనిదేల గ్రామంలో వి.ఆర్.ఓ వేంకటేశ్వర్లు కుమార్తె రిసెప్షన్‌లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ తో పాటు శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, కౌన్సిలర్ లు అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, లాలు ప్రసాద్, చింతా విజయ్ కుమార్, బాండ్స్ శ్రీను, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నరేష్, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం ఉద్యోగులకు శుభవార్త చెప్పిన పీఠాధిపతులు

మంత్రాలయం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : రాఘవేంద్రస్వామి మఠంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు శుభవార్త చెప్పారు. శనివారం రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం సందర్భంగా రథోత్సవం నుంచి మాట్లాడారు. శ్రీ మఠంలో పనిచేస్తున్న పర్మినెంటు ఉద్యోగులకు 5.5 శాతం డిఏ పెంచుతున్నామని, కాంట్రాక్టు ఉద్యోగులకు ఇప్పుడు ఇస్తున్న జీతాల పై అదనంగా మరో 2 వేల రూపాయలు, శ్రీ మఠం నిర్వహణలో ఉన్న శ్రీ పరిమళ విద్యానికేతన్ ఉద్యోగులకు అదనంగా 5 వందల రూపాయలు పెంచి ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. శ్రీ మఠం అభివద్ధిలో సహకరిస్తున్న శ్రీ మఠం సిబ్బందిని అభినందించారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో ప్రపంచ దేశాలలో భారతదేశం కీర్తి పతాకాన్ని ఎగరవేసిందని పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శాస్త్రవేత్తలకు అభినందించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శ్రీ మఠానికి సహయ సహకారాలు అందిస్తున్నారని, అలాగే ఇతర పార్టీ నాయకులు, రాఘవేంద్రస్వామి భక్తులని తెలిపారు. ఆరాధనోత్సవాలు దిగ్విజయంగా జరగడం తో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులకు, శ్రీ మఠం సిబ్బంది ఆశీస్సులు అందించారు.

# జగనన్న లేఔట్లలో ఆర్చీలు, గృహ నిర్మాణాలు నిర్దేశిత గడువులోపు పూర్తి కావాలి

- ఈ క్రాప్ బుకింగ్‌తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలతో పాటు ఆర్చీలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు లక్ష్యం మేరకు నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, 4జి టవర్స్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, జగనన్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, మిల్లెట్ ప్రోత్సాహకం, జగనన్న పాల వెల్లువ, పశు సంవర్ధక



శాఖ, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఓ పుల్లయ్య తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సిఎస్‌విసి అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సాగు చేసిన పంటలకు ఈ నెల 15 లోపు ఈ క్రాఫ్ బుకింగ్ తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. జగనన్న లేఔట్లలో లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు ఆర్చీల నిర్మాణాలు పూర్తి కావాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు కూడ నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను క్షేత్ర స్థాయి గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్, తహసీల్దార్ లాగిన్, ఫైనల్ ఆర్ ఓ ఆర్, రాళ్ళు నాటే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారులు పని చేయాలని సూచించారు. స్పందన అర్జీలను, జగనన్నకు చెబుదాం రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఏలో వెళ్లకుండా నాణ్యతగా, అర్జీదారుని సంతప్తి మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఇరిగేషన్ బోర్డు, వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించండి

- పంటల ఈ క్రాప్ త్వరితగతిన పూర్తి చేయాలి
- జగనన్న పాల వెల్లువ కొరకు రైతులకు రుణాలు ఇప్పించండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబరు 02, మనం న్యూస్: జిల్లా స్థాయిలో నీటి ఎద్దడి సమస్యలను అధిగమించేందుకు గాను ఇరిగేషన్ బోర్డు సమావేశాలు, వ్యవసాయ సలహాల మండలి సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. శనివారం విజయవాడ నుండి వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున జిల్లా స్థాయిలో ఇరిగేషన్ బోర్డు, వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలని, జగనన్న పాల వెల్లువ కొరకు రుణాలు ఇప్పించాలని, చిరుధాన్యాల సాగు పెంచాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల 25.3% తక్కువ వర్షపాతం నమోదైనది దీనివల్ల రాష్ట్రంలో 43% నీటి లభ్యత మాత్రమే ఉంది ని, భూగర్భ జలాలు దాదాపు రెండు మీటర్లు క్రిందికి వెళ్ళినది. కావున ఖరీఫ్‌లో ఉన్న పంటలను రక్షించుకోవాలి, దానికి కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించారు. ''వారబంది'' (ఆన్/ఆఫ్) పద్ధతిద్వారా కాలువలోని నీటిని అవసరమైనప్పుడు మాత్రమే వదులుకొని తరువాత వెంటనే కాల్వ గేట్లు మూసివేసే పద్ధతిని పాటించాలని ఆదేశించారు. 26 జిల్లాల కలెక్టర్లు వెంటనే వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించుకోవాలని దాని ప్రకారం నీటిని పొదుపుగా వాడుకునే విషయాలు రైతులకు వివరించి తక్కువ నీటిని అవసరమయ్యే పంటలను ప్రోత్సహించాలని ఆదేశించినారు. ఈ-క్రాప్ బుకింగ్ ఈనెల 30 తారీఖు లోపల పూర్తి చేయాలని, ఇప్పటివరకు నెమ్మదిగా జరుగుతున్న దాన్ని వెంటనే వేగంపెంచి రైతులకు ఇన్సూరెన్స్ మరియు ఇతర లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రాష్ట్ర ప్రభుత్వము వాతావరణ భీమా మీద ఆధారపడి భీమా పద్ధతిని అవలంబించడం వల్ల రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కొరకు ఈ-కేవైసీ, రైతు భరోసా కు కావలసిన చర్యలు తీసుకుని రైతులకు మేలు చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. వాతావరణము సరిగా లేనందున ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల కరెంటు వాడకం పెరిగిందన్నారు. కావున కరెంటు సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రీసర్వేలో భాగంగా ఫీల్డ్ పి.ఓ.ఎల్.ఆర్ మరియు సాదా బైనామా సెప్టెంబర్ లోనే పూర్తి చేసుకోవాలని ఆదేశించినారు. ఫైనల్ ఆర్.ఓ.ఆర్ అయిపోయిన వెంటనే కరెక్షన్స్ చేసుకుని భూమి హక్కు పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 2500 గ్రామాలు మూడో విడత రీసర్వేకి లక్ష్యం గా పెట్టుకున్నట్టు తెలిపారు. బి.ఎస్.ఎన్.ఎల్ టవర్ల నిమిత్తం వారికి 97.7% భూములు అందజేయడం జరిగిందని, మార్కెటింగ్ ఫెడరేషన్ గోదాములకు కావలసిన భూములు సేకరించడం మరియు గుర్తించడం జరిగిందని, ఈ భూములకు కావలసిన ధనం సిద్ధంగా ఉందని తెలిపారు. పెట్రోల్ పంపులు మరియు జన ఔషధీ కేంద్రాల కు ఇవ్వవలసిన అనుమతులు వెంటనే ఇవ్వవలసిందిగా ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ కొరకు రుణ సదుపాయం వెంటనే డిస్ట్రిక్ట్‌కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారి ద్వారా దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు రైతులకు ఇప్పించాలని ఆదేశించి నారు. రాష్ట్రంలో చిరుధాన్యాల సాగు విస్తీర్ణము మరియు వినియోగము పెంచాలని ఆదేశించినారు. ఆగస్టు నెల నుండి 8 జిల్లాలలో రాగి మరియు జొన్నలు విత్తుకోవడానికి సరఫరా చేయడమైందని తెలిపారు. హౌసింగ్ కు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమన్వయంతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పూర్తైన నాటికి పెయింటింగ్, నీరు, విద్యుత్ సదుపాయం, ఇంటర్నల్, అప్రోచ్ రోడ్స్, ఆర్చెస్ పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. లేఅవుట్ లో పెండింగ్ లో ఉన్న మ్యాజిక్ సోక్ పిట్స్, ఆర్చిలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆప్షన్-3 పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ సెప్టెంబరు 15వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు గాను అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన ప్రతి ఒక్క కేసును ఓపెన్ చేసి చూడడంతో పాటు, సంతప్తి చెందని అర్జీదారులకు ఇచ్చిన ఎండార్స్మెంట్ సరైన విధంగా ఇచ్చారా లేదా కూడా జిల్లా కలెక్టర్ల ఆడిట్ టీమ్ తనిఖీ చేసేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు రమాకాంత్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, సిపిఓ అప్పలకొండ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జి పిడి సిద్ధలింగ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో రాణించండి


- ఎమ్మెల్సీ బీ.టీ. నాయుడు




కర్నూలు, స్పోర్ట్స్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ న్యూస్: : నిత్యం యోగ సాధన చేయాలని యోగాతో నిత్య యవ్వనంగా కనబడతారని యోగ ద్వారా విద్య , ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని జిల్లా యోగాసన ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ, బీ.టీ.నాయుడు క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. అనంతరం యోగ మన దినచర్యలో భాగం కావాలని తెలిపారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. మరో అతిథిగా కోడుమూరు నియోజకవర్గం టి.డి.పి. ఇన్చార్జ్ ఆకె పోగు ప్రభాకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని పేద క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి యోగాసన పోటీలకు 180 మంది హాజరయ్యారని జిల్లాలో యోగ కార్యక్రమాలు అభివద్ధి పరచడానికి ప్రస్తుతం విస్తతంగా కషి చేస్తామని తెలియజేస్తూ తాము కేంద్ర ప్రభుత్వ క్రీడ మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన నేషనల్ యోగాసనా ఫెడరేషన్ వారికి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్లో యోగాసనా అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి అనుబంధంగా కర్నూలు జిల్లాలో తమ పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఎంపికలకు రాష్ట్ర యోగాసనా అసోసియేషన్ నుంచి పరిశీలకులుగా బాలసుబ్రమణ్యం హాజరై క్రీడాకారులను అభినందిస్తూ ఈ సందర్భంగా యోగా అభివద్ధికి విశేషంగా కషిచేసిన జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ధీరేష్ గౌడ్, ఉపేందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ కళ్యాణ్, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న వ్యాయామ ఉపాధ్యాయులు సుప్రియ, గీత ,రాజేశ్వరి, మల్లికార్జున, కిరణ్, ఈశ్వర్, నాగన్న, నాగరాజు, లోకేష్, వజ్ర రాజు హేమచంద్రుక తదితరులు పాల్గొన్నారు.

## పోలూరు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

బేతంచర్ల, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : మండల టిడిపి సీనియర్ నాయకులు పోలూరు అయ్యప్ప రెడ్డి కుమారుడు టిడిపి నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి పోలూరు పద్మావతమ్మ కుమారుడు చైతన్య శ్వేత వివాహం పట్టణంలో సాయిబాబా మండపంలో వివాహ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డి బుగ్గన ప్రసన్నలక్ష్మి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సోమిశెట్టి వెంకటేష్ బిజ్జం పార్థుడు టీజీ భరత్ మీనాక్షి నాయుడు కే ఈ ప్రతాప్ కే ఈ శ్యాంబాబు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి కాటసాని నర సింహారెడ్డి కాటసాని తిరుపాలు రెడ్డి ఫరూక్ తిక్క రెడ్డి భూమా జగత్ వి ఖ్యాత రెడ్డి తుగ్గిలి నాగిరెడ్డి అయ్యప్ప కుమారులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి పోలూరు రాఘవ రెడ్డి పట్టణంలో ప్రముఖులు టిడిపి నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.



## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న నాయకులు



మంత్రాలయం, సెప్టెంబర్ 2, (మనం న్యూస్) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా, శనివారం ఉత్తరారాధన వేడుకలు పురస్కరించుకుని, వైసీపీ నేత, సింగిల్ విండో చైర్మన్ వై. ప్రదీప్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, మాధవరం రాఘవేంద్ర రెడ్డి వేరు వేరుగా నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు వసంతోత్సవంలో పాల్గొని, మహా రథోత్సవంపై ఆశీనులైన శ్రీ ప్రహ్లాద రాయలకు రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి రథానికి లాగారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వివిధ వైకాపా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ఆర్



గోనెగండ్ల, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలో వైసీపీ పార్టీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు టి బందేనవాజ్ ఆధ్వర్యంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీపీ కార్యాలయం నుండి వైయస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ముందుగా స్వర్గీయ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల యూత్ అధ్యక్షులు బందే నవాజ్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. చిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహా నేత,జలయజ్ఞదాత, తన ప్రస్థానంలో తెలుగు ప్రజల శ్రేయస్సు అభివద్ధికొరకు నిరంతరం సేవ చేసిన ప్రజానాయకుడు అని అన్నారు.ఆరోగ్య శ్రీ,108,104 ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులకు దూరం చేసిన ఆరోగ్య దాత అని,ఉచిత విద్యుత్ ను ఇచ్చి రైతుల గుండెల్లో రైతు బాంధవుడుగా నిలిచాడన్నారు. రెండురూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పెదప్రజల గుండెల్లో దేవుడు గా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నదీముల్లా,బి. ఉస్మాన్, మాజీ మండల కన్వీనర్ గోవిందు, మలాంగ్, కాంట్రాక్టర్ కౌలుట్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- హాజరైన పాఠశాల చైర్మన్ నిర్మల కెనడి



నందికొట్కూరు టౌన్, ఆగస్టు 2, (మనం న్యూస్) : నంది కొట్కూరు పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో ముంద స్తు కష్ణాష్టమి వేడుకలు పాఠశాల చైర్మన్ నిర్మల కెనడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో చిన్నారులతో కష్ణుడు గోపికల వేషధారణలతో అలంకరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకష్ణుడు గోపికల వేషధారణలో అందరిని అలరింపజేసి ఆకట్టుకోవడంతో విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం




న్యూఢిల్లీ: యావత్ దేశం భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ మత్తులో తేలుతుంటే.. భారత హాకీ జట్టు సంచలన విజయం సాధించింది. పురుషుల హాకీ ఫైవ్స్ ఆసియాకప్ 2023 టైటిల్ను సొంతం చేసుకుంది. ఫైనల్లో దాయాదీ పాకిస్థాన్ను చిత్తు చేసి మరీ ఈ విజయాన్నందుకుంది. శనివారం హోరాహోరీగా సాగిన ఈ ఫైనల్లో భారత్ 6-4 తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయంలోపు ఇరు జట్లు 4-4తో సమంగా నిలవడంతో ఈ మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా నిర్ణయించారు. షూటౌట్లో భారత్ రెండో గోల్స్ చేయగా.. పాకిస్థాన్ ఒక్క గోల్ కూడా నమోదు చేయలేదు. తమ అవకాశాలను చేజార్చుకుంది. భారత గోల్ కీపర్ సమర్థవంతంగా అడ్డుకొని భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. షూటౌట్లో భారత ప్లేయర్లు మనిందర్ సింగ్, గుర్జోత్ సింగ్ గోల్స్ నమోదు చేశారు. మ్యాచ్ ఆరంభం నుంచి జోరు కనబర్చిన పాకిస్థాన్.. భారత ఆటగాళ్లకు పరీక్షగా నిలిచింది. ఇరు జట్ల ఆటగాళ్లు గోల్స్ కోసం హోరాహోరీగా తలపడ్డారు. పాకిస్థాన్ గోల్ పోస్ట్‌కి పదే పదే దూసుకెళ్లిన భారత్సే వారిపై ఒత్తిడి తెచ్చింది. కానీ పాకిస్థాన్ ఎదురుదాడికి దిగి వరుస గోల్స్ సాధించింది. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి 3-2తో ఆధిక్యంలో నిలిచిన పాకిస్థాన్ సునాయసంగా గెలిచేలా కనిపించింది. కానీ సెకండాఫ్లో భారత ప్లేయర్ మహమ్మద్ రహీల్ వరుసగా రెండు గోల్స్ నమోదు చేసి స్కోర్లు సమం చేశాడు. భారత్ తరపున సింగ్ జుగ్రాజ్(7వ నిమిషం), సింగ్ మనిందర్(10వ నిమిషం), రహీల్ మహమ్మద్ (19వ నిమిషం, 26వ నిమిషం)గోల్స్ నమోదు చేశారు. పాకిస్థాన్ తరపున అబ్దుల్ రెహ్మాన్(5వ నిమిషం), రాణా అబ్దుల్(13వ నిమిషం), హయత్ జికిరియా(14వ నిమిషం), లియాకత్ అర్షద్(19వ నిమిషం) గోల్స్ కొట్టారు.

# భారత్, పాక్ మధ్య మ్యాచ్ రద్దు..



## చెరో పాయింట్ కేటాయింపు

శ్రీలంకలో జరుగుతున్న ఆసియా కప్ టోర్నీలో భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. దీంతో రెండు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. తొలుత టాస్ గెలుచుకున్న టీం ఇండియా సారథి రోహిత్ శర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్ శర్మ 11, విరాట్ కోహ్లీ 4, శ్రేయస్ అయ్యర్ 14, శుభ్‌మన్ గిల్ 10 పరుగులకే ఔటయ్యారు. 25 ఓవర్లు ముగిసే సమయానికి టీం ఇండియా నాలుగు వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. 66 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోవడంతో టీం పరిస్థితి నిలకడగా ఆడుతూ చక్కదిద్దే బాధ్యతను ఇషాన్ కిషాన్, హార్దిక్ పాండ్యా చేపట్టారు. షాదాబ్ ఖాన్ వేసిన 29వ ఓవర్ రెండో బంతికి సింగిల్ తీయడంతో ఇషాన్ కిషాన్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 54 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతకు ముందు సెంచరీ దిశగా దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్న ఇషాన్ కిషాన్.. పాక్ బౌలర్ హారిస్ రవూఫ్ వేసిన 38వ ఓవర్ మూడో బంతిని భారీ షాట్ కొట్టడంతో బాబర్ ఆజామ్ కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో టీం ఇండియా ఐదో వికెట్ కోల్పోయింది. 38 ఓవర్లు ముగిసే సమయానికి టీం ఇండియా ఐదు వికెట్లు కోల్పోయి 204 పరుగులు చేసింది. ఇషాన్ కిషాన్ ఔటైన తర్వాత దూకుడుగా ఆడుతూ స్కోర్ పెంచిన హార్దిక్ పాండ్యా.. షాహీన్ అఫ్రిది వేసిన 44వ ఓవర్ తొలి బంతికి అఘా సల్మాన్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. ఆపై రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ వెంట వెంటనే ఔట్ కావడంతో టీం ఇండియా కష్టాల్లో చిక్కుకుంది. 44వ ఓవర్ లో హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా ఔటయ్యారు. 45వ ఓవర్ లో శార్దూల్ ఠాకూర్, 49వ ఓవర్ లో కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఔటవ్వడంతో టీం ఇండియా బ్యాటింగ్ ముగిసింది. తర్వాత పాకిస్థాన్ బ్యాటింగ్‌కి దిగడానికి ముందే మళ్లీ వర్షం కురుస్తుండటంతో మ్యాచ్ తొలుత వాయిదా వేశారు. ఎంతకీ వరుణుడు తెరిపి ఇవ్వకపోవడంతో రెండు జట్ల మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

# ఇషాన్ కిషన్ ఇస్మార్ట్ ఇన్నింగ్స్..

## ధోనీ రికార్డు బద్దలు!



టీమిండియా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్ జరిగిన మ్యాచ్లో అసాధారణ బ్యాటింగ్ చెలరేగిన ఇషాన్ కిషన్(81 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సలతో 82).. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డు బద్దలు కొట్టాడు. ఆసియాకప్ చరిత్రలో పాకిస్థా అత్యధిక పరుగులు చేసిన భారత వికెట్ కీపర్గా ఇషాన్ కిషన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో ధోనీని అధిగమించాడు. 2008 ఆసియాకప్లో పాకిస్థాన్‌పై ధోనీ 76 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే టాప్లో ఉండగా ఇషన్ కిషన్ అధిగమించాడు. ఈ జాబితాలో ఇషాన్ కిషన్(82), ధోనీ(76), ఎస్సీ ఖన్నా(56) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఆసియాకప్ చరిత్రలో ఓ వికెట్ కీపర్ 50 ప్లస్ రన్స్ చేయడం ఇది నాలుగోసారి మాత్రమే. ఇక వన్డే ఫార్మాట్లో ఇషాన్ కిషాన్కు ఇది వరుసగా నాలుగో హాఫ్ సెంచరీ. భారత్ తరపున ఈ ఘనత సాధించిన రెండో భారత వికెట్ కీపర్గా ఇషాన్ కిషన్ గుర్తింపు పొందాడు. పాకిస్థాన్తో తొలి ఇన్నింగ్స్లో 50 ప్లస్ రన్స్ చేసిన రెండో భారత లెఫ్టాండర్గా నిలిచాడు. భారత్ తరపున వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలు బాదిన దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, శ్రేయస్ అయ్యర్, సురేశ్ రైనా, మహమ్మద్ అజారుద్దీన్ల సరసన ఇషాన్ కిషన్ నిలిచాడు. ఈ మ్యాచ్లో 66 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన భారత జట్టును.. ఇషాన్ కిషన్ సూపర్ బ్యాటింగ్తో ఆదుకున్నాడు. హార్దిక్ పాండ్యా(90 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 87)తో కలిసి ఐదో వికెట్కు 138 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని అందించాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 48.5 ఓవర్లలో 266 పరుగులకు కుప్పకూలింది. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది నాలుగు వికెట్లు తీయగా.. హ్యారీస్ రౌఫ్, నసీమ్ షా మూడేసి వికెట్లు తీసారు. వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో కలిసి మెచ్యూర్గా బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్.. తనదైన షాట్లతో పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో 54 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్ సాయంతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం సెంచరీ దిశగా సాగిన అతని ఇన్నింగ్స్కు హ్యారీస్ రౌఫ్ బ్రేక్ వేసాడు. ఊరించే బౌన్సర్‌తో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.




మనం సినిమా
manamcinema

# నా కల నెరవేరిన రోజది

## విశాల్‌పై అభినయ ఆసక్తికర వ్యాఖ్యలు



కోలీవుడ్ నటుడు విశాల్ ను ఉద్దేశిస్తూ నటి అభినయ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాల్ కు తాను వీరాభిమానిని అని అన్నారు. 'ప్రేమ చదరంగం' నుంచి ఆయన్ని ఇష్టపడుతున్నానని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అభినయ తెలిపారు. అనంతరం విశాల్తో తన పెళ్లి జరగనుందంటూ వస్తోన్న వార్తల పైనా ఆమె స్పందించారు. ''చిన్నప్పటి నుంచి నాకు రజనీకాంత్ అంటే అభిమానం. ఆ తర్వాత నేను అంతలా అభిమానించింది విశాల్నే. విశాల్ నటించిన తొలి చిత్రం 'ప్రేమ చదరంగం' చూసి ఆయనకు వీరాభిమానిని అయ్యా. జీవితంలో ఒక్కసారైనా ఆయన్ని కలవాలనుకునేదాన్ని. ఆయన నటించిన 'పూజ'లో నేనూ యాక్ట్ చేశా. కాకపోతే, ఆయన్ని కలవడానికి వీలు పడలేదు. 'మార్క్ ఆంటోనీ'లో ఆయన తో మరోసారి కలిసి వర్క్ చేసే అవకాశం వచ్చింది. ఇందులో నేను ఆయన భార్యగా కనిపించనున్నాను. ఆ సినిమా షూట్లోనే ఫస్ట్ టైమ్ ఆయన్ని కలిశా. నా కల నెరవేరిన రోజుది. ఎంతో సంతోషంగా అనిపించింది'' ''విశాల్ను కలవక ముందు వరకూ ఆయనకు కోపం ఎక్కువ అనుకునేదాన్ని. కానీ ఆయన్ని కలిసిన తర్వాత మంచి వ్యక్తి అని అర్థమైంది. ఎదుటి వ్యక్తులకు ఎప్పుడూ సాయం చేస్తూనే ఉంటారు. అందరినీ ఒకేలా చూస్తారు. విశాల్కు నాకూ వివాహం అంటూ ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అందులో నిజం లేదు. చాలామంది మేమిద్దరం రిలేషన్లో ఉన్నామని మాట్లాడుకుంటున్నారు. అది అంతా అవాస్తవం మాత్రమే'' అని ఆమె తెలిపారు.

టాలీవుడ్‌లో హీరోయిన్ రాశి ఖన్నా ఎన్నో చిత్రాలలో నటించి మంచి విజయాలను అందుకుంది.. ఊహలు గుసగుసలాడే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైన రాశి ఖన్నా ఇటీవలే ఈమెకు అంతగా కలిసి రాలేదని చెప్పవచ్చు.. ఇప్పటికి ట్రెండ్‌కు తగ్గట్టుగా పలు సినిమాలలో నటించడమే కాకుండా తన అంద చందాలతో మెప్పిస్తూనే ఉంటుంది ఈ ముద్దు గుమ్మ.. ఈమె కెరియర్‌లో తొలిప్రేమ, బెంగాల్ టైగర్, సుప్రీం, ప్రతిరోజు పండగ తదితర చిత్రాలలో నటించి మంచి క్రేజ్ అందుకుంది. రాశి ఖన్నా తన అందంతో యువతను ఆకట్టు కున్న ఈ ముద్దుగుమ్మ కళ్ళు చెదిరే అందాలతో పలు రకాల ఫోటో లకు ఫోజులు ఇచ్చింది.. గ్లోబుల్ స్పా మాక్సిన్ కోసం రాశి ఖన్నా చేసిన ఫోటోషూట్లు అందరిని ఆకట్టుకునే విధంగా కనిపిస్తున్నాయి. ఉబికి

## అందాలతో రాశి ఖన్నా స్టన్నింగ్ ఫొటోస్

వస్తున్న తన అందాలతో ఈ ముద్దుగుమ్మ ఇచ్చిన ఫోటోలు కుర్రకారులను ఉక్కిరిబిక్కిరి అయ్యేలా చేస్తున్నాయి. ఈ రోజుల్లో కూడా ఇంత హాట్‌గా రాశి ఖన్నా కనిపిస్తు ఉండడంతో పలువురు నేటిజెన్లు సైతం కొన్ని రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఈ డ్రెస్సులో బార్బీ బొమ్మల కనిపిస్తోంది రాశి ఖన్నా. గ్లామర్ పరంగా తిరుగులేని అటువంటి విజయాలను అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవలే పక్కా కమర్షియల్, థాంక్యూ వంటి సిని మాలలో నటించి డిజాస్టర్‌గా మిగిలింది. రాశి ఖన్నా తమిళంలో కొన్ని చిత్రాలలో నటిస్తోంది సరికొత్త హీరోయిన్ల హవా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ అమ్మడికి కూడా పోటీ తప్పడం లేదు.. ఫోర్జి అనే వెబ్ సిరీస్‌లో భాగంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ముద్దుగుమ్మ ఇలాంటి ఫోటోలతో ఫోజులు ఇచ్చింది.

# మూడు భాషల్లో ఓజి పాన్ ఇండియా రిలీజ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అయితే ఇప్పుడు మంచి హైప్‌లో ఉన్నారని చెప్పాలి. పవన్ నటిస్తున్న క్రేజీ యాక్షన్ థ్రిల్లర్ రైడ్ చిత్రం ఓజి నుంచి అవైటెడ్ గ్లింప్స్ ఇప్పుడు రిలీజ్‌కి రాగా దీనితో అయితే ఫ్యాన్స్‌కి తమ హీరోని ఎలా చూడాలి అనుకుంటున్నారో మళ్ళీ ఇన్నాళ్ళకి చూసినట్టు అయ్యింది. దీనితో ఈ చిత్రంపై అంచనాలు కూడా మరింత స్థాయిలోకి వెళ్లిపోయాయి. అయితే ఈ అవైటెడ్ సినిమా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ఉంటుందా అనేది మొదటి నుంచి ప్రశ్న కాగా ఇప్పుడు దీనికి అయితే సమాధానం దొరికేసింది. ఈ చిత్రం పాన్ ఇండియా రిలీజ్‌ని అయితే మేకర్స్ కన్ఫర్మ్ చేసేసారు. మరి ఈ సినిమా మొత్తం మూడు భాషల్లో మాత్రం రిలీజ్ ఉన్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. తెలుగు సహా తమిళ్ మరియు హిందీ భాషల్లో అయితే ఓజి బ్లాస్ట్ ఉంటుంది అని ఈ గ్లింప్స్‌తో అయితే కన్ఫర్మ్ అయ్యింది. మరి గ్లింప్స్ స్టార్టింగ్‌లోనే ఈ మూడు భాషల్ని మెన్షన్ చేయడం చూడవచ్చు. సో ఓజి పాన్ ఇండియా రిలీజ్ కన్ఫర్మ్ అయ్యింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.